RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 193 ISSUE NO : 193 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, జనవరి 24, 2026 Saturday, January, 24 , 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

# స్టూవర్టుపురం దొంగల బ్యాచ్ బీఆర్ఎస్..



## ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

### కవితను చెల్లెగా గౌరవిస్తా.. - టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్,జనవరి 23,తెలంగాణ దిశ :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ తనపై వ్యక్తిగత హననం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే విచారణ జరుగుతోందని.. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకునేవాళ్లమని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంపై కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇద్దరువ్యక్తుల మధ్య సంభాషణ వినడంవ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించినట్లే అని పీసీసీ చీఫ్ తెలిపారు. కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వ్యాఖ్యానించారు. 'బట్ట కాల్చి మీద వేసి పారిపోతామంటే కుదరదు. అలీ బాబా420 దొంగల మాదిరి కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసింది. స్టూవర్టుపురం దొంగల బ్యాచ్ బీఆర్ఎస్' అని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆగిపోకుండా 'ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం' అంటూ కేటీఆర్ రాగాలు తీస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని, తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే సమాధానం లేదని మహేశ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైందని, దీన్ని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని మహేశ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం ప్రకారం విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష్య సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవి అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.



### తిరువనంతపురం-చర్లపల్లి మధ్య

## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

తిరువనంతపురం: మూడు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఓ ప్యాసింజెర్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు. తిరువనం తపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ రైళ్లను స్టార్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తిరువనంతపురం నుంచి చర్లపల్లి వరకు వచ్చే అమృత్ భారత్ రైలును కూడా ప్రారంభించారు. దీనితో పాటు నాగర్‌కోయిల్–మంగుళూరు, తిరువనంతపురం–తాంబరం మధ్య కొత్త అమృత్‌భారత్ రైళ్లు నడవనున్నాయి. త్రిసూరు నుంచి గురువాయూర్ మధ్య నడిచే ప్యాసింజెర్ రైలును కూడా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సర్వీసులు అందు బాటులో ఉండనున్నాయి.చర్లపల్లి నుంచి అమృత్‌భారత్ రైలు ప్రతి మంగళవారం ఉదయం 7.15 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ రైలు బుధవారం మధ్యాహ్నం 12.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఇక తిరువనంతపురం నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 5.30 నిమిషాలకు రైలు బయలుదేరుతుంది. గురువారం రాత్రి 11.30 నిమిషాలకు ఆ రైలు చర్లపల్లి చేరుకుంటుంది.



### పసికందును బావిలో

## పడేసిన కోతి..

### రక్షణ కవచమైన డైపర్..!

ఛత్తీస్‌ఘడ్‌లో ఘటన

ఛత్తీస్‌ఘడ్:మృత్యువు కోతి రూపంలో దాడి చేసినా.. అదృష్టం 'డైపర్' రూపంలో ఆ పసికందును కాపాడింది. తల్లి ఒడిలో నుంచి 20 రోజుల పసిబిడ్డను లాక్కెళ్లిన కోతి, ఆ చిన్నారిని ఓ బావిలోకి విసిరేసిం ది. అయితే పాప వేసుకున్న డైపర్ ఆమెను నీటిలో మునిగిపోకుండా చేయగా, స్థానికంగా ఉన్న ఓ నర్సు చేసిన అత్యవసర చికిత్స ఆ చిన్నారి ప్రాణాలను నిలబెట్టింది. అందులో ఓ కోతి సునీత చేతుల్లోని బిడ్డను బలంగా లాక్కొని ఇంటి పైకప్పు పైకి ఎక్కింది. కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారు గట్టిగా కేకలు వేస్తూ, టపాసులు పేల్చడంతో భయపడిన ఆ వానరం.. చేతిలోని బిడ్డను ఇంటి సమీపంలోని ఓ బావిలోకి విసిరేసి పారిపోయింది. వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు బకెట్ సాయంతో బావిలో నుంచి పాపను బయటకు తీశారు.

# సిట్ అధికారులకు సర్కార్ స్వేచ్ఛనివ్వడం లేదు

## బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్,జనవరి 23,తెలంగాణ దిశ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనివ్వడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.జూబ్లీహిల్స్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలు అన్ని విషయాల ను గమనిస్తూనే ఉన్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు చెప్పిన విధంగానే సిట్ అధికారులు వ్యవహరించాలని ఒత్తిడి పెరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. సిట్‌లోని అధికారులు చాలా సిన్సియర్, పవర్‌ఫుల్ అని, వారి మీద తమకు ఎలాంటి అనుమానాలు లేవన్నారు.

కానీ కేసు విచారణలో వారికి ఎంత స్వేచ్ఛనిచ్చారనే దానిపై అనుమానాలు వస్తున్నాయని అన్నారు. అసలు ఈకేసులో హరీశ్ రావు, కేటీఆర్‌లు అందరి ఫోన్లను ట్యాపింగ్ చేశారని విచారణకు పిలిచారా.. లేక వారి ఫోన్లు ట్యాప్ అయ్యాయని విచారిస్తున్నారా.. అనే విషయాన్ని సిట్ అధికారులుస్పష్టం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిరిసిల్ల వేదికగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకుని ఫోన్ ట్యాపింగ్ దందాకు తెరలేపారని ఆక్షేపించారు. కేసీఆర్‌కూతురే తన ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందని.. ట్యాపింగ్‌కి భయపడి ఓ ఏడాది హరీష్‌రావు, కవిత దంపతులు కూడా ఫోన్లు వాడలేదన్నారు. కేసీఆర్ హయాంలో బిచ్చగాళ్లు కూడా.. వాట్సాప్ కాల్ మాట్లాడాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఈ కేసులో తనకు కూడా సిట్ నోటీసులు ఇచ్చి వాంగ్మూలం తీసుకుందని బండి సంజయ్ అన్నారు.అది జగమెరిగిన సత్యమే.. కదా!ఫోన్ ట్యాపింగ్ ద్వారా గత పదేళ్ల కాలంలో వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇందులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రముఖ బిజినెస్‌మెన్లు, రాజకీయ నాయకులు, సినిమా సెలబ్రిటీలు, జడ్జీలు బాధితులనేది జగమెరిగిన సత్యమే కదా అని అన్నారు.



### మేడారం జాతరకు

## కేంద్రం భారీ సాయం

### రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల

**మేడారం, జనవరి 23,తెలంగాణ దిశ :** గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుం డటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాట కులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మ రింత పెరిగింది.



## పార్టీ సీనియర్ నాయకుడి కుటుంబానికి అండగా నిలిచిన కేసీఆర్

**హైదరాబాద్,జనవరి 23,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు,ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుం బానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీ ఆవిర్భావం నుంచే క్రి యాశీలకంగా పనిచేసిన జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. జగదీశ్ కుమార్తె సు కీర్తి మెడిసిన్ చదవాలనే ఆకాంక్షతో ప్రయత్నాలు చేస్తున్న విషయాన్ని పార్టీ నా యకుల ద్వారా తెలుసుకున్న కేసీఆర్, ఆమె విద్యాభ్యాసానికి తన వంతు సహా యాన్ని అందించారు. శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి మెడిసిన్ చదువుకు అవసరమైన ఫీజు చెక్కును కేసీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా సుకీర్తిని ఆశీర్వ దించిన కేసీఆర్.. 'మంచిగా చదువుకుని మంచి వైద్యురాలిగా ఎదగాలి. మీ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది' అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.

# భోజ్‌శాలలో భారీ భద్రత.. వైభవంగా సరస్వతీ పూజ



ఇండోర్: సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే ఇవాళ మధ్యప్రదేశ్‌లోని దార్ జిల్లాలో ఉన్న 11వ శతాబ్దం నాటి భోజ్‌శాల) –కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్‌లో వసంత పంచమి పూజలు నిర్వహించారు. భారీ భద్రత మధ్య పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో ఆ పూజలో పాల్గొన్నారు. సుమారు 8 వేల మంది పోలీసు, పారామిలిటరీ భద్రత ఏర్పాటు చేశారు. వివాదస్పదమైన భోజ్‌శాల–కమల్ మౌలా మసీదులో హిందువులు శుక్రవారం రోజు మొత్తం సరస్వతీ దేవి పూజలు చేసుకోవచ్చు అని గురువారం సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. అయితే మధ్యాహ్నం వేళలో ముస్లింలు కూడా ప్రార్థనలు చేసుకోవచ్చు అని కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. భోజ్ ఉత్సవ కమిటీ ఇవాళ సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్టించిన ప్రత్యేక పూజలు చేశారు. వేదిక మంత్రాల మధ్య అఖండ పూజ నిర్వహించారు. భారీ భద్రత మధ్య పూజలు సజావుగా సాగుతున్నాయని జిల్లా మెజిస్ట్రేట్ ప్రియాంక్ మిశ్రా తెలిపారు. ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు వారికి ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. వివాదాస్పద ఆలయ ప్రదేశాన్ని ఆరు సెక్టార్లుగా మార్చారు. ఇక సిటీని ఏడు జోన్లుగా చేసి భద్రత కల్పించారు. భోజ్‌శాలలో సరస్వతీ పూజ చేయడం సంతోషంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సైట్ అర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆధీనంలో ఉన్నది. 2003 నుంచి ఈ ఆలయంలో హిందువులు ప్రతి మంగళవారం సరస్వతీ దేవిని పూజిస్తున్నారు. శుక్రవారం మాత్రం ముస్లింలు ప్రార్థనలు చేస్తారు.

# కాశ్మీర్ లోయలో మంచువర్షం

## విమానరాకపోకలకు అంతరాయం



శ్రీనగర్, జనవరి 23:శుక్రవారం కాశ్మీర్ లోయ అంతటా కురిసిన మంచు వర్షం కారణంగా శ్రీనగర్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా శ్రీనగర్‌కు వచ్చే, వెళ్లే పలు విమానాలను రద్దు చేసినట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందుగా తాము ప్రయాణించాల్సిన ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించి తాజా విమాన స్థితిని తెలుసుకోవాలని అధికారులు సూచించారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నట్లు శ్రీనగర్ విమానాశ్రయం 'ఎక్స్' (ట్విట్టర్) లో పేర్కొంది. ప్రస్తుతం రన్‌వేల్లో మంచు తొలగింపు పనులు కొనసాగుతున్నాయని తెలిపింది.

మంచు వర్షం కారణంగా శ్రీనగర్‌లో టేకాఫ్‌లు, ల్యాండింగ్‌లు తాత్కాలికంగా నిలిపివేశామని ఇండిగో ఎయిర్‌లైన్స్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రయాణికులు విమానంలోలేదా భూమిపై ఎక్కువసేపు వేచి ఉండాల్సి రావచ్చని హెచ్చరించింది. అనుమతి లభించిన వెంటనే బయలుదేరేందుకు ముందుగానే బోర్డింగ్ ప్రక్రియ పూర్తిచేయవచ్చని కూడా తెలిపింది. స్పైస్‌జెట్ కూడా శ్రీనగర్‌కు సంబంధించిన అన్ని రాకపోకలు, అనుబంధ విమానాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ, ప్రయాణికులు తరచూ తమ విమాన స్థితిని పరిశీలించాలని సూచించింది. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేసింది.

# రైతులకు శాపంగా మారిన కన్జర్వేషన్ జోన్లు

## - మల్టీ జోన్ మార్చే వరకు మీ వెంటే ఉంటా.... బండారు దత్తాత్రేయ






**కుత్బుల్లాపూర్, జనవరి 23, (తెలంగాణ దిశ) :**పంచాయతీ నుంచి జిహెచ ఎంసిలో విలీనమైన తర్వాత కన్జర్వేషన్ జోన్లు రైతులకు శాపంగా మారిందని హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మల్టీ జోన్ మార్చే వరకు మీ వెంటే ఉంటానని భరోసా ఇచ్చారు. శుక్రవారం బీజేపీ దుండిగల్ సర్కిల్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై భౌరంపేట్ లో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాన్య సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉన్నారని, వారికి జరిగే నష్టం అపారమైనదన్నారు. రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఇవ్వడానికి రైతుల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. త్వరలో ముఖ్యమంత్రిని కలసి సమస్యలను వివరించి ఖచ్చితమైన పరిష్కారం కొరతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో 50 వేలమంది రైతులతో ఉద్యమాన్ని నిర్వహిద్దామని అన్నారు. ఉద్యమాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచి హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. గత 70 ఏండ్ల నుండి వాళ్ళ అధీనంలో ఉన్న లావణ్య పట్టాలు, ఔటర్ రింగ్ రోడ్డు సొంత పొలంలో నుండి వెళ్లినా కానీ వారి పొలంలోకి దారి ఇవ్వకుండా హెచ ఎండిఏ అధికారుల దారిని తొలగించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమస్యపై స్పందించి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రైతుల సమస్య అంటే ఇది అందరి సమస్య అని, అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు సాగుదామని అన్నారు. అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జీ అధ్యక్షులు భౌరంపేట్ మాజీ సర్పంచ్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మాజీ సర్పంచులు అర్కల వీరేశం గౌడ్, కొమ్ము మంగమ్మ, మాజీ ఎంపీటీసీ ఎస్. జంగారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి డి. విగ్నేశ్వర్ చారీ, సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, సరిగారీ సత్తిరెడ్డి, ఆకుల సత్యనారాయణ, పి. మాధవరెడ్డి, ఆకుల మల్లేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు దమ్మగారి సీతారాంరెడ్డి, తురాయి భానుగౌడ్, నాయకులు ఆర్. నర్సింహా చారి, ఆకుల విజయ్, యశ్వంత్, చిన్న, తలారి రాజ్ కుమార్, నామాల శ్రీకాంత్, విష్ణు తదితరులు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ దిశ) :**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్ డి) 2026 క్యాలండర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, స్త్రీ శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి శారద శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులను ఆయన అభినందించారు. వేదిక ఆధ్వర్యంలో వికలాంగుల హక్కులు సమస్యలు పరిష్కారం కోసం, ప్రభుత్వ పథకాలను అర్హులకు అంద జేయడంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కె వెంకట్, జిల్లా కార్యదర్శి కె. నాగలక్ష్మి, కమిటి సభ్యులు రమేష్, షైన్ బేగం, జిల్లా అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, బిజెపి నాయకుడు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, జనవరి 22 (తెలంగాణ దిశ) :**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు పట్టుదలతో చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని భాజపా శేరిలింగంపల్లి ఇంచార్జీ, సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మారబోయిన రవికుమార్ యాదవ్ ఆకాంక్షించారు. సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్ కె వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో ప్రత్యేకంగా రూపొందించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు. రాయదుర్గం జెడ్ పిహెచ్ ప్రభుత్వ పాఠశాల, ఖాజాగూడ జెడ్ పిహెచ్ ప్రభుత్వ పాఠశాలలలో మొత్తం 250 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తమ కుటుంబానికి విద్యపై ప్రత్యేక ఆసక్తి ఉందని, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామని తెలిపారు. మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగానికి విశేష ప్రాధాన్యం ఇచ్చి, ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఏదో ఒక విద్యా కార్యక్రమం నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో ముందుకు సాగారని గుర్తుచేశారు. ఆయన వారసత్వంగా గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతోందని తెలిపారు. రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఈ స్టడీ మెటీరియల్ ప్రత్యేకంగా తయారు చేయించామని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ప్రతిభ కనబరిచే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్, దయాకర్, అమర్, సురేందర్, శ్యామ్ యాదవ్, ఇందిరా, దుర్గా రామ్, పద్మ, అరుణ్, కిషోర్, సుధ, రాజేశ్, కిరణ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం, జీడిమెట్ల డిసిల బదిలీ



**కుత్బుల్లాపూర్, జనవరి 23, (తెలంగాణ దిశ) :**జిహెచ్ఎంసి పరిధిలో సాధారణ బదిలీల్లో భాగంగా పలు సర్కిళ్ల ఉప కమిషనర్లను స్థాన చలనం చేస్తూ కమిషనర్ ఆర్ వి. కర్ణన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న వి. నర్సింహను జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో జీడిమెట్ల సర్కిల్ నూతన ఉప కమిషనర్ గా డి. శంకర్ సింగ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శంకర్ సింగ్ యూసఫ్ గూడ సర్కిల్ నుంచి బదిలీపై జీడిమెట్ల సర్కిల్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్ పి. మల్లయ్యనుజిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎన్నికల అనుబంధ కమిషనర్ గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గాజులరామారం నూతన ఉప కమిషనర్ గా శ్రీపాద రామేశ్వర్ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# ఫీడర్ నిర్వహణ పనులతో నేడు నాగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం




**నాగారం, జనవరి 23, (తెలంగాణ దిశ) :**ఫీడర్ నిర్వహణ పనులతో పాటు చెట్ల కొమ్మలు కత్తిరించే కార్యక్రమాల నేపథ్యంలో శుక్రవారం నాగారం పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు నాగారం విద్యుత్ విభాగం ఇంచార్జీ అసిస్టెంట్ ఇంజనీర్ జె. శివనాయుడు తెలిపారు. ఇందులో భాగంగా 33/11 కెవి ఆర్ జి కె అహ్మద్ గూడ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కెవి భారత రత్న ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. దీని వల్ల ఈడెన్ గార్డెన్, ఆర్జీకే వై-జంక్షన్, ఎన్ జీఆర్ కాలనీ, విఆర్ ఫేజ్--1, 2, ఇందిరమ్మ కాలనీ, కేఎల్ ర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపు, విఆర్ హోమ్స్, పద్మజ ఎన్ క్లేవ్, సెయింట్ ఆడ్రూ స్కూల్, లక్ష్మీ గణపతి కాలనీ, సాయి శ్రీనివాస్ కాలనీ, బాలాజీ నగర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ పరిసర ప్రాంతాలు ప్రభావితమవుతాయని తెలిపారు. అదే విధంగా 33/11కెవి చక్రీ పురం సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కెవి బాబు రెడ్డి నగర్ ఫీడర్ చెట్ల కొమ్మలు కత్తిరించే పనుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో శిల్పా నగర్, మోడీ అపార్ట్ మెంట్, లావణ్య ఎన్ క్లేవ్, ప్రగతి ఎన్ క్లేవ్, చక్రధార ఎన్ క్లేవ్, బాబు రెడ్డి కాలనీ, లోటస్ కాలనీ, వికాస్ నగర్, లక్ష్మీ నగర్ ప్రాంతాలు ప్రభావితమవుతాయని అన్నారు. ఇక 33/11 కెవి చక్రిపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి శిల్పా నగర్ ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 11 గంటల నుండి 11. 30 గంటల వరకు స్వల్ప కాలిక విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కారణంగా సత్యనారాయణ కాలనీ (రోడ్డు నం.1 నుండి 12), శివ సాయి ఎన్ క్లేవ్, లోటస్ కాలనీ, అన్నమయ్య కాలనీ, జేడీ ఎన్ క్లేవ్, ఓం సాయి నగర్, కేబుల్ కాలనీ, శిల్పా నగర్, ఓల్డ్ మోడీ, మల్లికార్జున్ నగర్, వెంకట్ రెడ్డి కాలనీ, సాయి దుర్గ నగర్, భాగ్య నగర్, శ్రీనివాస నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# కొండగట్టులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## - శ్రీ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న టీటీడీపీ నేతలు



**హైదరాబాద్, జనవరి 23, (తెలంగాణ దిశ) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను టీటీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కొండగట్టు శ్రీ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జైరాం, టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు అశోక్ కుమార్ గౌడ్ తో పాటు టీఎన్ ఎస్ ఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్ కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన నారా లోకేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఐటీ రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పాలనలో సాంకేతికత వినియోగంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతూ ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. దేవుని ఆశీస్సులతో నారా లోకేష్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడిపి నాయకులు హరి, నరేష్ ముదిరాజ్, శివ, పవన్, మోహిత్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




**కాప్రా, జనవరి 23, (తెలంగాణ దిశ) :**స్వాతంత్ర సమరయోధుడు, అజేయ వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకల నుశుక్రవారం నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ నగర్ చౌరస్తాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసిఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు బిఏ. రామచంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. "నాకు రక్తం ఇవ్వండి.. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే నినాదంతో యువతను ఉద్యమ బాట పట్టించిన మహనీయుడు నేతాజీ అని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలబడి ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశభక్తి, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. నేటి యువత నేతాజీ చూపిన దేశభక్తి మార్గాన్ని అనుసరించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. నేతాజీ ఆశయాలు, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వనం మాణిక్యం, శ్రీనివాస్ యాదవ్, ఎర్ర మురళీగౌడ్, మనోహర్ గౌడ్, శివశంకర్, ఎండి. గౌసొద్దీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుతోనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ దిశ) :**ఓటు హక్కుతోనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. శుక్రవారం ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుకునే ఓటర్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా, అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ) విజయేందర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత గురించి కలెక్టర్ వివరించారు. సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు జరిగిన ముగ్గుల పోటీ, క్యారమ్స్, చెస్, టగ్ ఆఫ్ వార్ ఈవెంట్స్ లో విజేతలుగా నిలిచిన సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు కలిసి మై ఇండియా మై ఓట్ అంటూ ర్యాలీ నిర్వహించి ఓటు వినియోగం ప్రాధాన్యతపై ప్రజలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఒకే ఒక్క శాతం మంది దగ్గర 40 శాతం సంపద

దేశఆదాయంలో 58%.. ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. భారత్‌లోని 40శాతం సంపద అంతా ఒకే ఒక్క శాతంమంది సంపన్నుల వద్ద ఉంది. భారత్‌లో ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. స్థూల జాతీయాదాయం పెరుగుతున్నప్పటికీ చాలా దేశాల్లో ఆర్థిక అసమానతలు మాత్రం ఆశించిన స్థాయిలో తగ్గడం లేదని తాజా అధ్యయనమొకటి వెల్లడించింది. 2023నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం జనాభా.. ఆదాయ అసమానతలు పెరిగిన దేశాల్లోనే ఉందని పేర్కొంది. 1990తో పోలిస్తే మాత్రం అంతర్జాతీయ జనాభాలో 94శాతం మంది స్థూల జాతీయాదాయం పెరిగిందని తెలిపింది. దేశాల్లో, దేశాల మధ్య అసమానతలను తగ్గించడం ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డీజీ) పదోది. దాన్ని సాధించడంలో ప్రపంచ పురోగతిని గుర్తించేందుకు ఫిన్లాండ్‌లోని ఆల్టో విశ్వవిద్యాలయం సహా పలుఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు భారత్, బ్రెజిల్, చైనా తదితర దేశాల్లో ఉమ్మడిగా తాజా అధ్యయనాన్ని నిర్వహించారు. సంబంధిత వివరాలు 'నేచర్ సస్టెయినబిలిటీ' అనేజర్నల్‌లో ప్రచురితమయ్యాయి. అందులోని వివరాల ప్రకారం..2023 నాటికి ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది.. అసమానతలు తగ్గిన దేశాల్లో నివసిస్తున్నారు. – నాలుగింట ఒక వంతు మంది.. 1990తో పోలిస్తే ఆదాయం, అసమానతలు రెండూ గణనీయంగా పెరిగిన ప్రాంతాల్లో ఉన్నారు. ఉత్తర భారత దేశంలో అసమానతలు స్థిరంగా ఉన్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల్లో మాత్రం సమ్మిళిత పురోగతి కనిపించింది. ప్రజారోగ్యం, విద్య, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడులు పెరగడం, ఆర్థికాభివృద్ధి అందుకు దోహదపడ్డాయి. బ్రెజిల్‌లో పేద కుటుంబాలకు నగదు బదిలీ పథకాలు అసమానతలను తగ్గించేందుకు ఉపకరిస్తున్నాయి పేదలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారు" అన్న వాదన ఎన్నో ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం జపాన్‌ను సైతం అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగినప్పటికీ మన దేశంలో ఆర్థిక అసమానతలు ఏ మాత్రం తగ్గడం లేదు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత ఆర్థిక అసమానత భారత్‌లో ఉందని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026లో పేర్కొన్నారు. ఆ రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని 40 శాతం సంపద ఒకే ఒక్క శాతం మంది వద్ద ఉంది. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026 అంచనాలను విశ్లేషకులు లుకాస్ చాన్సెల్, రికార్డో గోమెస్ కరెరా, రోవైదా మోఫ్రిఫ్, థామస్ పికెట్టి ఎడిట్ చేసి, ప్రచురించారు. ఇటీవలి కాలంలో అసమానతలు తగ్గే సూచనలు కనపడకుండాపోయాయని ఆ రిపోర్టు తెలిపింది. భారత్‌లోని అత్యంత సంపన్న 10% వర్గం సుమారు 65% సంపదను పొందుతోందని నివేదిక తెలిపింది. ఆదాయ అసమానతలు కూడా మామూలుగా లేవు. దేశ ఆదాయంలో 58% ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. కిందిస్థాయిలో ఉన్న50% వర్గం వారికి దేశ ఆదాయంలో కేవలం 15% మాత్రమే దక్కుతోంది. 2014 నుంచి 2024 వరకు దేశంలోని సంపన్న టాప్10% వర్గం, బాటమ్‌లోని 50% వర్గం మధ్య ఆదాయం వ్యత్యాసం స్థిరంగా ఉందని నివేదిక తెలిపింది. అంటే పదేళ్ల క్రితం దేశంలో అసమానతలు ఎలా ఉండేవో ఇప్పుడూ అలానే ఉన్నాయి. భారతదేశంలో సగటు వార్షిక ఆదాయం పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 6,200 యూరోస్, అంటే దాదాపు రూ. 6.49 లక్షలు. సగటు సంపద పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 28000 యూరోస్. మహిళల శ్రమ భాగస్వామ్యం 15.7% మాత్రమే ఉందని, గత దశాబ్దంలో పెరుగుదల లేకపోయిందని నివేదిక తెలిపింది. ఇక మొత్తంగా భారతదేశంలో ఆదాయం, సంపద, లింగ పరమైన అసమానతలు అధికంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక విభేదాలుస్పష్టంగా ఉన్నాయని ఇది సూచించింది. 140 కోట్ల జనాభాలో దాదాపు 100 కోట్ల మంది తమ ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు స్థిరమైన ఆదాయంతో స్వేచ్ఛగా ఖర్చు చేయగలిగే వారు కేవలం 13–14 కోట్ల మంది మాత్రమేనని ఈ అధ్యయనం సూచిస్తోంది. అంటే భారత మార్కెట్‌ను అర్థం చేసుకోవాలంటే కేవలంజనాభా పరంగా కాకుండా, ప్రజల ఆదాయ స్థాయిలను, ఖర్చు విధానాలను విశ్లేషించడం అవసరం. భారత్‌లో ఆర్థిక అసమతుల్యత గణనీయంగా ఉంది. నగరాల్లో ఉన్నత, మధ్య తరగతులకు మంచి ఆదాయ వృద్ధి కనిపిస్తున్నా, గ్రామీణప్రాంతాల్లో ఇంకా తక్కువ ఆదాయ స్థాయిలు కొనసాగుతున్నాయి. ఆదాయ వ్యవస్థ మెరుగుపడకపోతే వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరగదు. దేశంలో చాలా మంది అనిశ్చిత ఉపాధిపై ఆధారపడటంతో, నిర్దిష్ట ఆదాయ స్థాయిని చేరుకోవడం కష్టమవుతోంది. 100 కోట్ల మంది వినియోగదారులు వ్యక్తిగతఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వీరి ఆదాయం ప్రధానంగా ఆహారం, వైద్యం, విద్య వంటి అవసరాలకే సరిపోతోంది. విలాస వస్తువులు, గృహోపకరణాలు, వినోదం, టూరిజం వంటి విభాగాల్లో వీరు పెద్దగా ఖర్చు చేయడం లేదు. ఈ వాస్తవం మార్కెట్ వ్యూహాలపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. మధ్యతరగతి, ఉన్నత వర్గాలే లక్ష్యం. భారతమార్కెట్‌ను అనేక కంపెనీలు మధ్యతరగతి, ఉన్నత వర్గాలను లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చేశాయి. అయితే, వినియోగ సామర్థ్యం పరంగా చూస్తే, తక్కువ ఆదాయం గల వినియోగదారులు పెద్ద సంఖ్యలో ఉన్నందున, మార్కెట్ వ్యూహాలను పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ప్రీమియం ఉత్పత్తులతో పాటు, బడ్జెట్–ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్, స్థిరమైన ధరల వ్యూహాలు, ఫైనాన్స్– ఆధారిత వినియోగ మోడల్స్ ద్వారా ఈ వర్గాన్ని ఆకర్షించే మార్గాలను పరిశీలించాలి. భారత మార్కెట్ వృద్ధి కొనసాగాలంటే కేవలం ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా పెట్టుకోవడం సరిపోదు. తక్కువ ఆదాయ గల వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని, వారికి అందుబాటులో ఉండే ఉత్పత్తులు, సేవలు రూపొందించాలి. సరసమైన ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి తేవడం, ఈఎంఐ లేదా ఫైనాన్స్ మోడళ్లను ప్రవేశపెట్టడం, గ్రామీణ మార్కెట్లకుచేరువ కావడం ద్వారా వినియోగదారుల స్థాయిని విస్తరించుకోవచ్చు. డిజిటల్ విస్తరణ ద్వారా కూడా ఈ వర్గానికి మార్కెట్‌ను మరింతచేరువ చేయొచ్చు. ఈ మార్గాల్లో వ్యూహాలు అమలు చేస్తే తక్కువ ఆదాయంగల వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరిగి, భారత ఆర్థికవృద్ధికి కొత్త దిశలో ఉత్సాహం లభించవచ్చు. ఆర్థిక అసమతుల్యతను అధిగమించాలంటే ఉపాధి కల్పన సరైన పరిష్కారంగా పరిగణించాలి. ప్రజల ఆదాయాన్ని పెంచేలా.. ప్రభుత్వ కార్యక్రమాలు.. ఉద్యోగ కల్పన పెంచడం, కార్మిక వేతనాలు పెంచడంతోపాటు, స్థిరమైన ఉపాధి అవకాశాలను పెంచడం, వ్యవసాయాన్ని ఆదాయ వృద్ధి మార్గంగా తీర్చిదిద్దేందుకు ఆధునికీకరణ, గోదాములు, ప్రత్యక్ష మార్కెటింగ్ విధానాలు అవసరం. వినియోగదారుల మార్కెట్ విస్తరణపై దృష్టి పెట్టడం అత్యవసరం. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వృద్ధిని సాధించవచ్చు.

# ఘనంగా ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు









**ఏఎస్ రావునగర్, జనవరి 23, (తెలంగాణ దిశ)** :యువగళ సారథి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా తెలుగు యువత మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున ఆధ్వర్యంలో ఏఎస్ రావునగర్ డివిజన్ కుషాయిగూడ పారిశ్రామిక వాడలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, ఇంద్రకీలాద్రి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు తాళికోట హరికృష్ణ, తెదేపా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిజికె మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు ఆదర్శ నాయకుడిగా ఎదుగుతూ, ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వినూత్న ఆలోచ నలతో, యువతను భాగస్వాముల్ని చేస్తూ ముందుకెళ్తున్న నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నా రని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, మానవత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభైరవ సాంబశివరావు, ప్రసాద్ , దండమూడి, దేవినేని, రామ్మోహన్ , ప్రసాద్, తెలుగు యువత నాయకులు హేమంత్, విజయ్, వెంకట్, మనోజ్, పారిశ్రామికవేత్తలు కొండల్ రావు, నాగ మురళీ, పాపారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు వేదిక తెలంగాణ




## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**శేరిలింగంపల్లి, జనవరి 22 (తెలంగాణ దిశ)** :నూతన ఆవిష్కరణలకు తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నిర్వహించిన ఏస్ టెక్--2026 ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏస్ టెక్ ఆధ్వర్యంలో ఆర్కిటెక్చర్, డిజైన్, నిర్మాణ రంగాలకు చెందిన సంస్థలు తమ ఉత్పత్తులు, పరికరాలు, నూతన సాంకేతికతలను ప్రదర్శించడం ద్వారా తమ నైపుణ్యాలను ప్రపంచానికి తెలియజేసే అవకాశం లభిస్తోందన్నారు. ఇలాంటి అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఎల్లవేళలా ఉంటుందని, నిర్మాణం, తయారీ రంగ సంస్థలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. 2037 నాటికి తెలంగాణను ముందు వరుసలో నిలపడం ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్న మంత్రి, అందుకోసం అన్ని వర్గాలను కలుపుకుని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ మాట్లాడుతూ, ఆసియాలోని ప్రముఖ ఆర్కిటెక్చర్, డిజైన్ సంస్థలు, నిర్మాణ సామగ్రితో కూడిన ఏస్‌టెక్ హైదరాబాద్--2026 ఎక్స్ పోను జనవరి 23 నుంచి 25 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఎక్స్‌పోలో నిర్మాణం,ఇంటీరియర్స్, ఇంజనీరింగ్ రంగాలకు సంబంధించిన నూతన ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు. ఆర్కిటెక్చర్, నిర్మాణం, ఇంజనీరింగ్, నిర్మాణ సామగ్రి, ఇంటీరియర్స్ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కరణలు, అత్యాధునిక సాంకేతికతలు, పరిశ్రమ నాయకులతో నెట్ వర్కింగ్, జ్ఞాన భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించుకోవడం ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశమని గాంధీ అన్నారు. భవన నిర్మాణం, డిజైన్ రంగ నిపుణులకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని, పరిశ్రమలోని తాజా పోకడలు, ఆవిష్కరణలను ఒకే వేదికపై వీక్షించే అవకాశం లభిస్తుందన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అన్ని విభాగాలు ఒకే చోట లభించడం విశేషమని పేర్కొన్న ఆయన, రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ అగ్రభాగాన దూసుకెళ్తోందని తెలిపారు.



# నెట్టింట 3డీ కార్టూన్ ఫీవర్!

సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుంటే.. ఒకదాని తర్వాత ఒకటి 3డీ ముఖాలు, క్యారెక్టర్లు కనిపిస్తున్నాయా  పెద్ద తల, చిలిపి కళ్లతో నవ్వుతున్న ఫొటోలు చూడగానే.. కార్టూన్ సినిమా పోస్టర్‌లా అనిపిస్తున్నాయా  అయితే, మీరు ఇప్పటికే మొదలైన కొత్త ట్రెండ్ జోన్‌లో ఉన్నారు! ఎందుకంటే.. ఇప్పుడు అందరూ తమ సెల్ఫీలను సినిమా లుక్‌లోకి మార్చుకుంటున్నారు. ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ వెనుక ఉన్న మాయాజాలం.. గూగుల్ జెమినీ నానో బనానా ప్రో! ఇది ఫొటోను సాధారణ ఫిల్టర్‌లా మార్చదు.. పూర్తిగా కొత్తదానిలా క్రియేట్ చేస్తుంది. అందుకే ఫొటోలోని ముఖం, భావం, లైటింగ్ అన్నీ రియలిస్టిక్‌గా కనిస్తాయి. దానికితోడు చిలిపిగా, పిక్సర్ స్టయిల్‌లో ఆకట్టుకుంటాయి. ఇలాంటివే ఇప్పుడు ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ట్రెండ్‌ని ఇప్పటికే పలువురు ఏఐ క్రియేటర్లు ట్రై చేశారు. సింపుల్‌గా.. '3డీ క్యారికేచర్ లుక్‌లో, పెద్ద తలతో, చిలిపి ముఖ కవళికలతో ఫొటో కావాలి' అని ప్రాంప్ట్ చేస్తే సరిపోతుంది. మీకు కావాల్సిన క్యారెక్టర్ మీ కళ్ల ముందు వాలిపోతుంది. ఇందులో ఆశ్చర్యపడిపోవడానికి ఏం లేదు. జెమినీ మోడల్ తన క్రియేటివ్ జీనియస్ ఎప్రోచ్‌తో ఇదంతా చేస్తున్నది. ఫొటోను ఎక్కడా ఎడిట్ చేయదు.. కొత్తగా ప్రొడ్యూస్ చేసి ఇస్తుంది. మాటలతో, ఎమోషన్‌తో, బ్యాక్‌డ్రాప్‌తో అన్నీ మీరు కోరినట్టుగా ఇచ్చేస్తుంది. ఉదాహరణకు.. 'పారిస్ సన్‌సెట్‌లో నా 3డీ ఫొటో కావాలి' అని చెబితే.. ఆ సన్నివేశం, ఆ లైటింగ్ అన్నిటినీ ఫొటోలో జొప్పిస్తుంది. ఫొటో డీటెయిల్స్, వెబ్ డేటా అన్నిటినీ కలిపి.. నిజంగా జీవం ఉన్న ఫొటోని స ృష్టిస్తుంది. అన్నీ కలిపి నిజంగా మీరే అనిపించేలా, ఫిల్మీ లుక్‌లో మెరిసే క్యారికేచర్‌గా మారిపోతుంది. ఈ ఫీచర్ ప్రత్యేకత ఏమిటంటే.. యూజర్ తన ఇమేజ్ టోన్‌ని మాటలతోనే కంట్రోల్ చేయొచ్చు.

# బీహార్ లో ఎయిడ్స్ కలకలం..!

పాట్నా:సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం మనదేశంలో హెచ్ఐవి అధికం గా ఉండేది. సురక్షితం కానీ శృంగారంలో పాల్గొనడం వల్ల చాలా మంది హెచ్ఐవి బారిన పడేవారు. ఇప్పటికి కూడా ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో హెచ్ఐవి కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇక మనదేశంలో చూసుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతూనే ఉన్నప్పటికీ.. ఒక రాష్ట్రంలో మాత్రం రికార్డు స్థాయిలో హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి. సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పోస్ట్ ప్రకారం.. మన దేశంలోని బీహార్ రాష్ట్రంలో ఓ జిల్లాలో 7,400 హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి. ఇందులో 400 మంది చిన్నారులు కూడా ఉండడం విశేషం. 7400 హెచ్ఐవి బాధితులలో 3,544 మంది మహిళలు, 2,733 మంది పురుషులు ఉన్నారు. సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన పోస్ట్ విపరీతంగా సర్కులేట్ అవుతున్న నేపథ్యంలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.. కొందరేమో ఒక మత ఆచారం ప్రకారం బీహార్ రాష్ట్రంలో నుదుటిమీద కత్తితో ఘాటు పెట్టుకుంటారని.. దీనివల్ల హెచ్ఐవి వ్యాప్తి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# విద్యే సమాజాభివృద్ధికి మూలాధారం

## - వసంత పంచమి సందర్భంగా ఘనంగా సరస్వతి పూజ
## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, జనవరి 23, (తెలంగాణ దిశ)** :వసంత పంచమి సందర్భంగా శుక్రవారం మల్లాపూర్  బంగీయ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ వివిన ర్ గార్డెన్స్ లో సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యే సమాజాభివృద్ధికి మూలాధారమని అన్నారు. జ్ఞానం, వివేకం, సంస్కారాలు కలిగిన తరాలను తీర్చిదిద్దడంలో సరస్వతి దేవి అనుగ్రహం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సరస్వతి పూజా కార్యక్రమంలో బంగీయ సాంస్కృతిక సంఘం సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ప్రదీప్, కొయలకొండ రాజేష్, దాసరి సాయి, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సెరినిటీలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం







**నాగారం,జనవరి 23, (తెలంగాణ దిశ):** వసంత పంచమి రోజున చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే... వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిష్యత్‌లో అమ్మ వారి కృపతో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని నాగారం, రాంపల్లి సెరినిటి పాఠశాలల వ్యవస్థాపకులు నోముల వసంత తెలిపారు. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి పుణ్య తిథి, శుభప్రదం అని అన్నారు. సరస్వతిదేవి పూజ చేయటం, సరస్వతి దేవి మంత్రాలు చదవటం, చదువుకునే పిల్లలు తమ మనసులోని కోరికలు అమ్మ వారికీ చెప్పు కుంటే, అవీ తప్పకుండా నెరవేరతాయని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో అమ్మ వారి కృపా కటాక్షాలు అందరికి లభించాలని అభిలషించారు.

వేద పండితులు సుబ్రహ్మణ్యం పంతులు ఆధ్వర్యంలో మరో ముగ్గురు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, వేద పండితుల ఆశీర్వచన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీ సరస్వతి మాత వసంత పంచమి రోజే జన్మించిందని అన్నారు. అంత పవిత్రమైన ఈ రోజున అక్షరాభ్యాసం చేయించడం చాలా విశిష్టత కలిగి ఉండటం వలన చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు, బాసర, వర్గల్, విజయవాడ లాంటి పుణ్య క్షేత్రాలలో చేయిస్తారని తెలిపారు. అంత దూరం వెళ్ళలేని వారికి అమ్మవారి ఆశీస్సులు అంద జేయాలనే ఉద్దేశ్యంతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, తల్లి దండ్రులను అభినందించారు.



Volume : 3 Issue No. 193 తెలంగాణ దిశ SATURDAY, JANUARY, 24 , 2026 శనివారం, జనవరి 24, 2026

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై

# మహిళా రైతుల్లో చైతన్యం..

### మహిళా రైతులతో మమేకమై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళా కాంగ్రెస్





**హైదరాబాద్, జనవరి 23, (తెలంగాణ దిశ):** గ్రామీణ పేదల జీవనాధారంగా, ముఖ్యంగా మహిళా రైతులకు ఉపాధి భరోసాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయంపై మహిళా రైతాంగంలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పర్యటనలు చేపట్టి మహిళా రైతులతో నేరుగా మమేకమవుతూ అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మయూరి సింగ్ హాజరై మహిళా రైతులకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై స్పష్టత కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లా జమ్మాపురంలో, ఖమ్మం జిల్లా బచ్చన్నపేట మండలం పాలేరులో, మహబూబాబాద్ జిల్లా వేంనూరు గ్రామంలో, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామంలో మహిళా రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధికి భరోసా కల్పించేందుకు, పేదలకు పని హక్కు ఇవ్వాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం దేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. అలాంటి పథకానికి గాంధీజీ పేరు తొలగించడం దేశ స్వాతంత్ర్య విలువలను, మహా నేతల త్యాగాలను అవమానించడమేనని తీవ్రంగా విమర్శించారు. పథకానికి పేరు మార్పుతో పాటు నిధుల కేటాయింపులు తగ్గించడం, పని దినాల సంఖ్యను క్రమంగా కుదించడం, కూలీ చెల్లింపుల్లో జాప్యం వంటి చర్యల వల్ల గ్రామీణ మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు..

ముఖ్యంగా చిన్న రైతులు, భూమిలేని కూలీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకంపై పూర్తిగా ఆధారపడి ఉన్నారని తెలిపారు. మహిళా రైతులు తమ పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు, వ్యవసాయ ఖర్చులు ఈ పథకం ద్వారా వచ్చే ఆదాయంతోనే నెరవేర్చుకుంటున్నారని, అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలకు మహిళా కాంగ్రెస్ అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

మహిళా రైతులు సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో గ్రామీణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మహిళా కాంగ్రెస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు.

పనిదినాలు పెంచాలని, కూలీ రేట్లు పెంచాలని, చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, మహిళా రైతులు పాల్గొంటున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళా రైతాంగ హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మహిళా కాంగ్రెస్ నేతలు తెలిపారు.



# జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదు

### టిడబ్ల్యూజెఎఫ్ సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలో మామిడి సోమయ్య హెచ్చరిక




**సూర్యాపేట, జనవరి 23, (తెలంగాణ దిశ) :** జర్నలిస్టులను గుర్తించకుండా వారి సమస్యలను విస్మరిస్తే ఏ ప్రభుత్వం అయినా పతన దశకు చేరుకోవడం ఖాయమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య హెచ్చరించారు. సూర్యాపేటలోని భాస్కర్ ఇన్ ప్యాలెస్ లో టిడబ్ల్యూజెఎఫ్ సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల జీవితం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవం కోసం టిడబ్ల్యూజెఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కో--కన్వీనర్లు బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావు, జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పాల్గొన్నారు. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజం భారత రాజ్యాంగానికి నాలుగో స్తంభమని అన్నారు. పులిపలుపుల ఆనందం జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. 60 ఏళ్లు దాటిన జర్నలిస్టుల సంక్షేమానికి దేశ వ్యాప్తంగా కొత్త సంఘం ఏర్పడిన విషయాన్ని వెల్లడించారు.

నూతనంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాల్వాయి జానయ్య మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా జర్నలిజంలో కొనసాగుతున్న తాను జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘంగా టిడబ్ల్యూజెఎఫ్ ను చూస్తున్నానని తెలిపారు. ప్రతి జర్నలిస్టు సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన కమిటీకి ఎన్నికైన నాయకులకు ఇన్సూరెన్స్ పత్రాలను మామిడి సోమయ్య చేతుల మీదుగా అందజేశారు.

#### టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



టిడబ్ల్యూజెఎఫ్ సూర్యాపేట జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య, జిల్లా కార్యదర్శిగా ముశం హరిప్రసాద్, కోశాధికారిగా తాందారపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడిగా లింగాల సాయి గౌడ్, కార్యదర్శిగా నందిపాటి సైదులు ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా వంగాల వెంకన్న,

ఒగ్గు సోమన్న, గుడపూరి ప్రభాకర్ ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా నజీర్ ఖాన్, కొంగల సతీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శ్రీరాములు కృష్ణ, ఓరుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బొల్లికొండ సతీష్, మీసాల నాగయ్య, పెంటగాని సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హాజరైన జర్నలిస్టులందరూ నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# ఘనంగా ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు




**ఏఎస్ రావునగర్, జనవరి 23, (తెలంగాణ దిశ) :** ఆంధ్ర ప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ కమలానగర్ లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు మాట్లాడుతూ నారా లోకేష్ నేటి యువతకు ఆశాకిరణమని అన్నారు. ఆధునిక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శక పాలనతో రాష్ట్ర అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తున్న దూరదృష్టి గల నాయకుడన్నారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన పాత్ర చారిత్రాత్మకమన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని అన్నారు. అదే విధంగా పేదల సంక్షేమం, సామాజిక బాధ్యతే నారా లోకేష్ రాజకీయ జీవన విధానమని, సేవా కార్యక్రమాలే ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపే నాయకుడిగా నారా లోకేష్ నిలిచారని ప్రశంసించారు. యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన నారా లోకేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఐటీ రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పాలనలో సాంకేతికత వినియోగంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దేవుని ఆశీస్సులతో నారా లోకేష్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్, స్థానిక సీనియర్ నేతలు గొట్టిపాటి వెంకటేశ్వరావు, మొవ్వ శ్రీనివాస కుమార్, బాలాజీ, గరికపాటి శ్రీనివాసరావు, హౌసింగ్ బోర్డు బాబాయ్ నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, నాగరాజు, నాగేశ్వరావు, రామకృష్ణ, గోబేరు రమేష్, కోటేశ్వరరావు, సారధి, శేషు, రామ కోటేశ్వరరావు, వెంకన్న, చంటి, నాగరాజు, నారాయణ రావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# భారీగా పెరిగిన బంగారు రుణాలు...!



సాధారణంగా చిన్న మొత్తం రుణాలపై ఆధారపడే తక్కువ ఆదాయ రుణగ్రహీతలు తక్షణ అవసరాల కోసం బంగారు రుణాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ మేరకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) గణాంకాలు చెబుతున్నాయి. పెరుగుతున్న బంగారం ధరలు, ఇతర అన్-సెక్యూర్డ్ క్రెడిట్‌తో పోలిస్తే బంగారు రుణాలపై తక్కువ వడ్డీ రేట్లు, కొత్త రుణాలను మంజూరు చేయడంలో మైక్రోఫైనాన్స్ సంస్థలు(ఎంఎఫ్‌ఐ) ఎక్కువ తనిఖీ వంటి అంశాలు ఇందుకు కారణమయ్యాయి. ఆర్‌బీఐ తాజా డేటా ప్రకారం, ఈ ఏడాది జూన్ నాటికి బంగారంపై రుణాలు 122 శాతం పెరిగాయి.

అయితే మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ నుంచి వచ్చిన డేటా అదే సమయంలో మైక్రోఫైనాన్స్ రుణాలు 16.5 శాతం తగ్గాయని చూపుతోంది. మైక్రోఫైనాన్స్ సంస్థల విషయంలో అమలవుతున్న కఠినమైన నిబంధనలు, అన్‌సెక్యూర్డ్ చిన్న రుణాల లభ్యత తగ్గడం వల్ల కూడా ప్రజలు బంగారం తాకట్టు పెట్టేందుకే చూస్తున్నారు. ముఖ్యంగా నెలవారీ ఆదాయం లేని, తక్కువ డాక్యుమెంటేషన్ ఉన్న గ్రామీణ ప్రాంతాలు, అసంఘటిత రంగాలలో ఉన్న వారి నుంచి బంగారు రుణాలకు అధిగ డిమాండ్ ఉంది. ఆర్‌బీఐ డేటా ప్రకారం, 2025, జూలై నాటికి బంగారు ఆభరణాలపై ఉన్న రుణాల విలువ రూ. 2.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇదే సమయానికి అన్-సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్ రుణాలు కేవలం 6 శాతం పెరిగి రూ. 2.91 లక్షల కోట్లకు చేరాయి. వ్యక్తిగత రుణాలు 8 శాతం పెరిగి రూ. 15.36 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

ఎంఎఫ్‌ఐల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు రూ. 1.34 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇక, కొన్ని నెలలుగా ఊహించని స్థాయిలో రికార్డు వేగంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. 2025లో ఇప్పటివరకు బంగారం ధరలు 44.14 శాతం పెరిగాయి, ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన 10 గ్రాముల పసిడి రూ. 1,13,800 వద్ద ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 800 పెరిగి రూ. 1,02,600కి చేరింది.


## భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్...



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాలు సూచీలకు కొత్త ఉత్సాహాన్నిచ్చాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న బలమైన అంచనాలు, భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు తిరిగి మొదలవడం వంటి అంశాలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను బలపరిచాయి. దీంతో కొనుగోళు వెల్లువెత్తడంతో సూచీలు రోజంతా లాభాల్లోనే కొనసాగాయి. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 594.95 పాయింట్లు ఎగబాకి 82,380.69 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 169.90 పాయింట్లు లాభపడి 25,239.10 వద్ద ముగిసింది. యూఎస్ ఫెడ్ సమావేశంలో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని, అలాగే భారత్-యూఎస్ వాణిజ్య చర్చలపై నెలకొన్న ఆశావహ దృక్పథం మార్కెట్లకు ఊతమిచ్చాయని మార్కెట్ నిపుణులు తెలిపారు.

కొత్త జీఎస్టీ రేట్లు, పండగ సీజన్ డిమాండ్ అంచనాలతో ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్ స్టాక్స్ మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. ఈ రోజు ట్రేడింగ్‌లో ఎఫ్ఎంసీజీ రంగం మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా నిఫ్టీ ఆటో సూచీ 1.44%, నిఫ్టీ ఐటీ 0.86%, నిఫ్టీ బ్యాంక్ 0.47% చొప్పున లాభపడ్డాయి. సెన్సెక్స్ షేర్లలో కోటక్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్ టీ, మారుతీ సుజుకీ, టాటా స్టీల్ వంటివి ప్రధానంగా లాభపడగా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా లాభాలతోనే ముగిశాయి. ఇదే సానుకూల ధోరణి కరెన్సీ మార్కెట్‌లోనూ కనిపించింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.13% బలపడి 88.05 వద్ద స్థిరపడింది.

## అదానీ పోర్ట్స్, ఓఎన్‌జీసీని దాటి విలువైన కంపెనీగా ఎటర్నల్




ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో మాతృసంస్థ ఎటర్నల్ కీలక మైలురాయిని చేరుకుంది. మంగళవారం నాటి ర్యాలీ తర్వాత ఎటర్నల్ మార్కెట్ విలువ దాదాపు రూ. 3.16 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది దిగ్గజ అదానీ పోర్ట్స్, ఓఎన్‌జీసీ, ఆదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా మోటార్స్ లాంటి కంపెనీలను అధిగమించింది. మంగళవారం సాయంత్రం మార్కెట్లు ముగిసే సమయానికి జొమాటో షేర్ ధర 1.19 శాతం పెరిగి రూ. 327.15 వద్ద ఉంది.

గత నెలలో ఎటర్నల్ షేరు ధర 2.75 శాతానికి పైగా, గత మూడు నెలల్లో 31 శాతానికి పైగా పెరిగింది. ఈ నెల ప్రారంభంలో దేశీయ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కూడా స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్టు ప్రకటించింది.

రానున్న రోజుల్లో షేర్ ధర రూ. 420కి పెరగవచ్చని విశ్లేషించింది. ఇటీవల జొమాటో ఆదాయం వేగంగా పెరుగుతుండటం, క్విక్-కామర్స్ విభాగం బ్లింక్‌ఇట్ నుంచి పెరుగుతున్న రెవెన్యూ ద్వారా ఎటర్నల్ కంపెనీపై ఇన్వెస్టర్లకు విశ్వాసం పెరుగుతోంది.

తాజా రూ. 3 లక్షల కోట్ల మార్కెట్ విలువతో ఎటర్నల్ నిఫ్టీ-50లో టాప్-25 జాబితాలో స్థానం దక్కించుకుంది. కంపెనీ మార్కెట్ క్యాప్ అదానీ పోర్ట్స్(రూ. 3.03 లక్షల కోట్లు), ఓఎన్‌జీసీ(రూ. 2.96 లక్షల కోట్లు), భారత్ ఎలక్ట్రానిక్స్(రూ. 2.94 లక్షల కోట్లు), అదానీ ఎంటర్‌ప్రైజెస్(రూ. 2.77 లక్షల కోట్లు), విప్రో( రూ. 2.66 లక్షల కోట్లు), టాటా మోటార్స్( రూ. 2.63 లక్షల కోట్లు), కోల్ ఇండియా(రూ. 2.44 లక్షల కోట్ల) కంటే ఎక్కువగా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా దేశీయ అతిపెద్ద కంపెనీలలో కొన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ (రూ. 19.01 లక్షల కోట్లు), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (రూ. 14.84 లక్షల కోట్లు), భారతీ ఎయిర్‌టెల్ (రూ. 11.06 లక్షల కోట్లు) ఉన్నాయి.

# మరో రెండు సార్లు వడ్డీ కోత...!



పండుగ సీజన్‌లో మరో రెండు సార్లు వడ్డీ రేట్లలో కోతలు ఉండొచ్చని అంతర్జాతీయ ఏజెన్సీలు అంచనా వేస్తోన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వచ్చే అక్టోబర్, డిసెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. రెండు దఫాల్లో మొత్తంగా 50 బేసిస్ పాయింట్లు

కోత పెట్టొచ్చని విశ్లేషించింది. ఒక వేళ అదే జరిగితే రుణాలు చౌకగా మారనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 4 శాతం కంటే దిగువన నమోదు కావొచ్చని అంచనా వేసింది. ద్రవ్యోల్బణం కట్టడిలోనే ఉన్నందున రానున్న రెండు సమీక్షల్లో వడ్డీ రేట్ల తగ్గింపు ఉండొచ్చని విశ్లేషించింది. మరోవైపు జిఎస్‌టి శ్లాబుల తగ్గింపునతోనూ ధరలు మరింత దిగిరావొచ్చని మోర్గాన్ స్టాన్లీ పేర్కొంది. గడిచిన ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో రెపోరేటును 0.25శాతం చొప్పున ఆర్‌బిఐ తగ్గించింది. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేటు 1 శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. మోర్గాన్ స్టాన్లీ అంచనా ప్రకారం రెండు విడతల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గితే.. రెపో రేటు 5 శాతానికి తగ్గనుంది.


## జీఎస్టీ తగ్గింపును వినియోగదారులకు బదలాయిస్తాం




ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డెయిరీ వినియోగదారులను గుడ్‌న్యూస్ ప్రకటించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను తమ పాల, ఆహార ఉత్పత్తులకు అమలు చేశామని, తగ్గిన పన్నుల మేరకు ధరలను సవరించినట్టు మంగళవారం ప్రకటనలో వెల్లడించింది.

ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ తగ్గింపును వినియోగదారులకు పూర్తిస్థాయిలో బదలాయిస్తాం. పండుగ సీజన్‌లో చౌకగా తమ ఉత్పత్తులు అందరికీ అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. తగ్గించిన ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని సంస్థ తెలిపింది. జీఎస్టీ రేట్ల మార్పు కారణంగా తమ పాలు, వివిధ రకాల ఉత్పత్తులు ఇప్పుడు జీరో ట్యాక్స్ లేదా 5 శాతం పరిధిలోకి వస్తాయి. పనీర్, వెన్న, జున్ను, నెయ్యి, మిల్క్‌షేక్‌లు, ఐస్ క్రీమ్ లాంటి రోజువారీ ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గాయి. ఉదాహరణకు, 500 గ్రాముల వెన్న ప్యాక్ ఇప్పుడు రూ. 305కి బదులుగా రూ. 285కి లభిస్తుంది. బటర్‌స్కాచ్ కోన్ ఐస్ క్రీమ్ రూ. 35 నుంచి రూ. 30కి తగ్గుతుందని మదర్ డెయిరీ వివరించింది. రోజువారీ పాల ప్యాకెట్ల ధరలు కూడా తగ్గుతాయని మదర్ డెయిరీ తెలిపింది. ఒక లీటరు టోన్డ్ టెట్రా ప్యాక్ పాల ధర రూ. 77 నుంచి రూ. 75కి తగ్గుతాయి. మిగిలిన వాటిపై కూడా జీఎస్టీ ప్రయోజనాలు అందిస్తామని మదర్ డైరీ పేర్కొంది.

## వాహన ఉత్పత్తిలో తగ్గుదల!



వాహనాల ఉత్పత్తిలో తగ్గుదల చోటు చేసుకుంది. ఈ ఏడాది ఆగస్టులో నెలలో ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో 4.1 శాతం తగ్గుదల చోటు చేసుకున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు తయారీదారులు డీలర్లకు పంపిన డెలిమ్షులు దాదాపు 9 శాతం తగ్గాయి. వాహనాలపై జిఎస్‌టిని తగ్గించనున్నామని కేంద్రం ప్రకటించిన తర్వాత ఒక్కసారిగా అమ్మకాలు తగ్గాయి. ధరల తగ్గింపు ఆశతో వినియోగదారులు కొనుగోలు నిర్ణయాలను వాయిదా వేసుకుంటున్నారని.. 'గడిచిన ఆగస్టులో ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 8.8 శాతం తగ్గి 3,22,000 యూనిట్లకు చేరాయి. మొత్తం ప్రయాణికుల వాహనాల ఉత్పత్తి 4 శాతం తగ్గి 1,25,000 యూనిట్లకు పరిమితమయ్యాయి. దీంతో అనేక డీలర్‌షిప్‌లలో రిటైల్ అమ్మకాలు దెబ్బతిన్నాయని ఆ వర్గాలు తెలిపాయి. దీంతో ఆగస్టు చివరి నాటికి కార్ల ఇన్వెంటరీ నిల్వలు 60 రోజులకు చేరుకున్నాయి. మొత్తం ఛానల్ ఇన్వెంటరీ దాదాపు 6,00,000 యూనిట్లకు చేరింది. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి డెలివరీలు 8 శాతం తగ్గాయి. ఎంఅండ్ఎం 9 శాతం కంటే ఎక్కువ, హ్యుందాయ్ మోటార్ ఇండియా డిస్పాచ్‌లు సుమారు 10 శాతం తగ్గాయి.

'గడిచిన ఆగస్టులో ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 8.8 శాతం తగ్గి 3,22,000 యూనిట్లకు చేరాయి. మొత్తం ప్రయాణికుల వాహనాల ఉత్పత్తి 4 శాతం తగ్గి 1,25,000 యూనిట్లకు పరిమితమయ్యాయి." అనిసొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియోమ్) డైరెక్టర్ జనరల్ రాజేష్ మీనన్ పేర్కొన్నారు. ద్వి, త్రిచక్ర వాహన అమ్మకాలు 7.1 శాతం పెరిగి 18.3 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. స్కూటర్ అమ్మకాలు 12.7 శాతం, మోటార్‌సైకిళ్లు 4.3 శాతం చొప్పున పెరిగాయి. సియోమ్ గణాంకాల ప్రకారం.. ఆథర్ డిస్పాచ్‌లు దాదాపు 70 శాతం పెరిగి 22,757 యూనిట్లకు చేరాయి. హీరో మోటోకార్ప్ 5.4 శాతం వృద్ధిని నమోదు చేయగా..రాయల్ ఎన్‌ఫీల్డ్ డిస్పాచ్‌లు 56 శాతం పెరిగాయి. గడిచిన ఆగస్టులో మూడు చక్రాల వాహనాల అమ్మకాలు 8.3 శాతం పెరిగి 76,000 యూనిట్లకు చేరాయి.

## 60 కోట్లు దాటిన ఓటీటీ యూజర్లు...



దేశంలో ఓటీటీ యూజర్ల సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతోంది. తాజాగా మీడియా కన్సల్టింగ్ సంస్థ ఆర్మ్యాక్స్ ఓటీటీ ఆడియన్స్ రిపోర్ట్-2025 ప్రకారం, దేశంలో ఓవర్-ది-టాప్(ఓటీటీ) వీడియో ప్రేక్షకుల సంఖ్య 60.12 కోట్లకు పెరిగింది. ఇది దేశ జనాభాలో 41.1 శాతానికి సమానం. గతేడాది కంటే 10 శాతం అధికం. అంతేకాకుండా 14.82 కోట్ల మంది వినియోగదారులు యాక్టివ్ పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌లను కొనసాగిస్తున్నారు. టీవీలలో ఓటీటీలను వాడుతున్న వారి సంఖ్య 12.92 కోట్ల మంది ఉండగా, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 87 శాతం పెరిగింది. ముఖ్యంగా ఈ ఏడాది టీవీలలో ఓటీటీలకు కనెక్ట్ అయిన వారి సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది. గతంలో మొబైల్‌లలో ఎక్కువమంది ఓటీటీ యాప్‌లను ఉపయోగించేవారు. ఆ ధోరణి ఇప్పుడు టీవీలలోనూ పెరిగింది. కొత్తగా లాంచ్ అవుతున్న టీవీలలో కస్టమర్లను ఆకట్టుకునేందుకు దాదాపు అన్ని కంపెనీలు ఇన్-బిల్ట్ ఓటీటీ యాప్‌లతో .

విడుదల చేస్తున్నాయి. ఇదే సమయంలో బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ వినియోగం కూడా పెరుగుతోంది. చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ కంటెంట్ చూసే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ కారణంగానే దేశంలో అత్యంత వేగంగా ఓటీటీల వినియోగం పెరుగుతోందని ఆర్మ్యాక్స్ మీడియా ఫౌండర్, సీఈఓ శైలేష్ కపూర్ పేర్కొన్నారు.

# తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాల యాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది.ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధిలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది.



# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర

న్యూఢిల్లీ: ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్ధంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయెా.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు..

సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# యాసభాషల వ్యాకరణం..!

ప్రామాణిక వైయాకరణుల గ్రంథాలు, భాష్యకారుల రచనలు చదువుతున్న కొద్దీ ఆనాటి పండితుల్లో సైతం ఏవో తెలియని గడబిడలుండేవని తెలుస్తుంది. వారి భ్రమల వల్లో, ఇతర కారణాల వల్లో వారి రచనల్లో కొన్ని తారుమారులు, ఆక్షేపణలు దొర్లాయని కూడా అర్థమౌతోంది. నేడు కూడా మనలో కొందరు వ్యాస రచయితలు అదే రీతిగా భ్రమలు, ప్రలోభాలకు గురవుతూ నిజమైన వైయాకర ణులకు అన్యాయం చేస్తున్నారా గత చరిత్ర నుంచి గుణపాఠం నేర్చుకున్నదేనా అన్న భావనలు కలుగుతున్నాయి. కాలం మారింది. టెక్నాలజీ పెరిగింది. అయినా ఆ దుష్ప్ర'భావ'జాలాలు వదలకపోవ డం, విశాల దృక్పథం కొరవడటం బాధాకరమే! గ్రాంథిక భాషకు వ్యాకరణ రచన 'ఆంధ్ర శబ్ద చింతామణి'తో మొదలై డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య(వ.గో.కృ)తో ఆగిపోయింది. చాలామంది బహుజనపల్లి వారే గ్రాంథిక భాష వ్యాకరణ రచనలో చివరి వారనుకుంటారు కానీ, డాక్టర్ వ.గో.కృ. పరిష్కరించిన సమూల శ్రీమదాంధ్ర ఋగ్వేద సంహిత (తి.తి.దే) సంపుటాలు చదివితే కొత్త ఛందస్సులో అనువాద పద్యాలు దర్శనమిస్తాయి. అంటే డాక్టర్ వ.గో.కృ. కూడా చివరగా గ్రాంథిక భాషకై కొద్దో గొప్పోవ్యాకరణాన్ని జోడించినట్లే కదా! వ్యావహారిక భాషను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు దాదాపు రెండున్నర శతాబ్దాల క్రితం ఇద్దరుపెద్ద ఉద్యమమే చేసి 'వ్యావహారిక భాషకు వ్యాకరణం రచిస్తామని ఘంటాపథంగా శపథం చేశారు. ఆ తర్వాత వారు రాయలేక కన్ను మూశారు. 'వ్యావహారిక భాషా వ్యాకరణం' అనేశీర్షికనే అందిపుచ్చుకొని 1956లో వ్మాయ మహాధ్య క్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య తన 29వ యేటే 1474 సూత్రాలతో అమోఘమైన (యాసభాషల) వ్యాకరణం రచిం చి, 1958లో ప్రథమ ముద్రణగా వెలువరించారు. ఈ ఉద్గ్రంథం అ ప్పటి ప్రసిద్ధ కవి పండితుల, ఆచార్యుల ప్రశంసలందుకొని, ప్రామాణికతకు సూచికగా నిలిచింది. 1990 సంవత్సరం తర్వాత మార్కెట్లో ఈ వ్యాకరణ గ్రంథం అందుబాటులో లేనందున, సినిమా మీడియా ప్రభావం వల్ల ఆ గ్రంథ ప్రాచుర్యం తగ్గింది. ఫలితంగా ఇప్పుడు సూత్రాల రూపేణా ఉన్న వ్యాకరణమే అసలైందని పదే పదే చెప్పాల్సిన దుస్థితి ఏర్పడింది. పైగా కొందరు అసలు వ్యావహారిక 'భాషా వ్యాకరణ'మే లేదని బుకాయింపు రచనలు చేయనారంభిం చారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రచనలు మన తెలుగు సాహిత్యంలో గతంలో కూడా జరిగాయంటే నమ్మశక్యం కాదు. సాక్షాత్తూ 'ఆంధ్ర శబ్ద చింతామణి' గ్రంథమే సుమారు 600 ఏండ్లు అజ్ఞాతంలో ఉంది. 'అధర్వణ కారికలు' కూడా సుమారు 300 ఏండ్లు అజ్ఞాతంలోనే ఉంది. ఈ రెండు విషయాలనూ అహెూబిలుడనే పండితుడు తన పద్యాల్లో తెలిసో తెలీకో పొందుపరిచాడు. ఇతని నిజనామం 'గాలి ఓబులయ్య'. ఈ పేరు గంభీరంగా లేదనో ఏమో.. ఆ పేరును సంస్కృతీకరించి 'ప్రభంజనం–అహెూబిలపతి'గా తన గ్రంథాలలో రాసుకొన్నాడనివిదితమవుతోంది. కాగా ఈఅహెూబిలుడే–కేతన మహాకవి రచించిన 'ఆంధ్రాభాషాభూషణం' అనే వ్యాకరణ గ్రంథా న్ని చదివి బాగా ఆక్షేపించాడు. చింతామణి వ్యాకరణ గ్రంథం ఉన్నదని తెలిసీ దాన్ననుసరించాక కేతన తనదైన శైలిలో కొత్త వ్యాకరణ రచన చేశాడన్న భ్రమతోనే అహెూబిలుడు ఆక్షేపిస్తూ కొన్ని రచనలు చేశాడు. అంతేకాక మరికొందరు సమకాలి కులుసైతం కేతనను బాగా ఆక్షేపించారని చరిత్ర చెప్తున్నది. పోక డలు నేడు కూడా వ్యాకరణాల విషయంలో పునరావృతమవుతుండ టం తీవ్ర విచారకరం. 1958లో ప్రథమ ముద్రణగా వెలువడిన 'వ్యావహారిక భాషా వ్యాకరణం' గ్రంథాన్నే స్వల్ప మార్పులతో ద్వితీయ ముద్రణగా తేవడం మన తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలకు గర్వకారణం.

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు



రాయ్ పూర్: రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్దాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్దాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవుతూ వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్‌కౌంటర్‌లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# కౌలు రైతులకు ఎపి ప్రభుత్వం శుభవార్త

### లక్ష వరకు రుణం మంజూరు చేయడానికి నిర్ణయం

**అమరావతి,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకు శుభవార్త చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్‌ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయను న్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే పక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్దిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. కొందరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు.

# గ్రేటర్ లోపునర్విభజన లొల్లి..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సినిమాలో ఏదో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలు ముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్‌లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోప ణలు వస్తున్నాయి.గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యం లోకి వచ్చింది.వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి 300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణన లోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్‌లో 20 మున్సిపాలి టీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్ధం గా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్‌తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్‌గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్‌బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయం లోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్‌లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్‌ను అధికారులు గుర్తించి పేర్కొనడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటున్నారు పలువురు కార్పొరేట ర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు.. ఏ వార్డు వైశాల్యం ఎంత. అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలను ఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్‌పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. వార్డుల బౌండరీల విషయంలో రెండు మూడుసార్లు మార్పులు చేర్పులు జరిగినట్లు టాక్. కొందరు రాజకీయ నేతల ఒత్తిడితోనే వార్డుల హద్దులను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పాత గ్రేటర్ పరిధిని..విలీన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోకి రాకుండా..బల్ధియా అధికారులు జాగ్రత్త పడ్డట్లు కనిపిస్తుంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని డివిజన్లను అదే ప్రాంతంలో పునర్విభజన చేశారు. పక్కనే ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో గతంలో 58 వార్డులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులు..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే అప్పటికే ఉన్న లోకల్ బాడీల పరిధిలో మాత్రమే ఈ విభజన జరిగింది తప్ప అన్నింటిని ఒక్క దగ్గరకి చేర్చి విభజించలేదన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ఇప్పటికే ఉన్న ఆరు జోన్ల పరిధిలో ఉన్న వార్డుల సంఖ్య ఎంత పెరిగింది..ఏయే వార్డు రెండు వార్డులుగా విభజన అయిందన్న అంశాలపై క్లారిటీ లేదు. ఏ వార్డులో ఎంత జనాభా ఉంది అన్న అంశంలో స్పష్టత లేకపోవడంతో బీజేపీ డీలిమిటేషన్‌ను తప్పుబడుతుంది. వార్డుల విభజన మ్యాపులు లేకపోవడంతో తమ అభ్యంతరాలను సూచనలను చెప్పేందుకు ఆస్కారం లేకుండా పోతుందనేది రాజకీయ పార్టీల వాదన. అయితే పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్‌లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది.

# ఆ రెండు జైళ్లు వీఐపీలు

**నెల్లూరు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు వేగంగా మారు తున్న నేపథ్యంలో, రాష్ట్రం లోని రెండు ప్రధాన కారాగారాలు విజయ వాడ జిల్లా జైలు ,నెల్లూరు సెంట్రల్ జైలు అనూహ్యంగా ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన కేసులు పెరగడం, వాటిలో రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు రిమాండ్‌కు వెళ్లడం వల్ల ఈ జైళ్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఒకప్పటి వరకు సాధారణ నేరస్తులే ఎక్కువగా ఉండే ఈ జైళ్లలో ఇప్పుడు వీఐపీలు, రాజకీయ నాయకుల రాకపోకలు పెరగడంతో వాతావరణం పూర్తిగా మారిపో యింది. ఇటీవలి కాలంలో నెల్లూరు జైలులో మళ్లీ హల్‌చల్ మొదలైం ది. మాచర్లకు చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరు డు సహా పలువురు రిమాండ్ ఖైదీలుగా అక్కడికి చేరుకోవడం చర్చనీయాంశమైంది. అంతకు ముందు నెల్లూరు సెంట్రల్ జైలు పెద్ద కేసుల కోసం ఎక్కువగా వినియోగించబడేది కాదు. విశాఖపట్నం రాజమండ్రి, కడప జైళ్లలోనే ముఖ్యనిందితులను ఉంచేవారు. కానీ తాజాగా నెల్లూరు, విజయవాడ జైళ్లపైనే అధిక భారం పడుతోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపిన కేసులు తిరుమల లడ్డూ కల్తీ, ములకలచెరువు నకిలీ మద్యం, లిక్కర్ స్కాం, నెల్లూరులో మహిళా డాన్‌లపై నమోదు చేసిన కేసులు అన్నీ ఏదో ఒక విధంగా ఈ రెండు జైళ్లకే చేరుతున్నాయి. ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో కూడా ఈ కేసులు రోజూ హాట్ టాపిక్ కావడంతో జైళ్ల చుట్టూ రద్దీ పెరుగుతోంది. ప్రతిరోజూ నిందితుల రాకపోకలు, విచారణలకు పంపడాలు, కొత్త ఆరోపణలతో రిమాండ్‌కు వచ్చే వారు ఇలా జైల్లో జరిగిన ప్రతి చిన్న కదలిక కూడా వార్తగా మారుతోంది.నెల్లూరు సెంట్రల్ జైలులో ఇప్పుడు ప్రధాన కేసులకు సంబంధించిన వ్యక్తులే ఎక్కువ. తిరుమల లడ్డూ కేసులో అరెస్టయిన పది మంది అక్కడే రిమాండ్‌లో ఉన్నారు. మహిళా డాన్‌గా గుర్తింపు పొందిన అరుణ,సీపీఎం హత్య కేసులో నిందితురాలు కామాక్షి కూడా అక్కడే ఉన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ , పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటివ్యక్తుల రిమాండ్ కూడా ఇదే జైల్లో కొనసాగింది.ఇక విజయ వాడ జిల్లా జైలూ వీఐపీలతో నిండిపోయిన పరిస్థితిలో ఉంది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి), లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి , ఎస్పీవై డిస్టిలరీస్‌కు చెందిన సజ్జల శ్రీధర్ రెడ్డి , సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ వంటి వారు అక్కడే ఉన్నారు. గతంలో చిన్న నేరస్తులు ఎక్కువగా ఉండే ఈ జైలు, ఇప్పుడు భారీ సెక్యూరిటీ అవసరమయ్యే వీఐపీలతో నిండి సిబ్బందికి సవాలుగా మారింది. ఈ పరిస్థితులు చూస్తుంటే, ఏపీలో రాజకీయాలు, పోలీసు కేసులు, జైలు వాతావరణం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి పోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

# యూరప్ నుంచి యూటర్న్!



ప్రయాణాలు అత్యంత ఆహ్లాదకరంగా సాగుతాయి. పొగమంచుతో నిండిపోయే హిల్ స్టేషన్లు.. వెండిరంగులో మెరిసే మంచు పర్వతాలు యాత్రికులను రా రమ్మని పిలుస్తుంటాయి. ఇక మంచు దుప్పటి కప్పుకొన్న కొండలపై స్కీయింగ్, స్నోబోర్డింగ్ లాంటి సాహస క్రీడలు.. అంతులేని థ్రిల్‌ను పంచుతాయి. అయితే, ఇలాంటి యాత్రలు చేయాలంటే.. చాలామంది 'యూరప్ ట్రిప్' వెయ్యాల్సిందే అంటారు. కానీ, మన దేశంలోనూ అ: తకుమించిన అనుభూతుల్ని అందించే అందమైన పర్యాటక కేంద్రాలెన్నో ఉన్నాయి. సిమ్లా (హిమాచల్ ప్రదేశ్): స్విస్ గ్రామీణ ప్రాంతాలే కాదు.. మన సిమ్లా కూడా భూతల స్వర్గమే! మంచుతో నిండిపోయే రోడ్లు, చెక్క కుటీరాలు, దట్టమైన దేవదారు అడవులు.. స్విట్జర్లాండ్‌ను తలపిస్తాయి. ఇక ఇక్కడి వలసరాజ్యాల కాలం నాటి వారసత్వ భవనాలు.. ఆ పాత చారిత్రక వాతావరణాన్ని కళ్లకు కడతాయి. ముఖ్యంగా, శీతాకాలంలో ఈ ప్రాంతమంతా పొగమంచుతో ఆహ్లాదకరంగా మారుతుంది. ఆకర్షణీయమైన యురోపియన్ స్పర్శను అందిస్తుంది.

ప్రక ృతి సౌందర్యం, సాహస క్రీడలు, స్కీయింగ్, స్కేటింగ్, యాక్, పోనీ సవారీలకు సిమ్లా ప్రసిద్ధి. ఇక్కడికి 15 కి.మీ. దూరంలోని కుఫ్రీ కూడా అదుతేమైన సందర్శన స్థలమే! ఇక్కడ 'కుఫ్రీ ఫన్ వరల్డ్ వైల్డ్‌లైఫ్ జూలో మంచు చిరుత పులులు, యాక్ వంటి జంతువులను వాటి సహజ ఆవాసాలలో చూడవచ్చు.

గుల్మార్గ్ (జమ్మూ – కశ్మీర్): మంచు పర్వతాల్లో సందడి చేయడానికి ఆల్ప్స్ పర్వతాలే అవసరం లేదు. అంతకుమించిన హిమాలయాలు మన చెంతనే ఉన్నాయి. ఈ శీతాకాలంలో జమ్మూకశ్మీర్‌లోని గుల్మార్గ్‌కు ప్రయాణం కట్టండి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకొన్న పర్వతాలు, పైన్ అడవులు.. ఆల్ప్స్ అందాలను మించిన అనుభూతిని అందిస్తాయి. ఇక్కడి మంచు కూడా మందంగా, నిర్మలంగా ఉంటుంది. స్కీయింగ్, స్నోబోర్డింగ్, మౌంటెన్ బైకింగ్, ట్రెక్కింగ్ వంటి సాహసయాత్రికులకు గుల్మార్గ్ స్వర్గధామమే! ఇక్కడి గండోలా రైడ్.. ప్రపంచంలోనే ఎత్తయిన కేబుల్ కార్లలో ఒకటి.

ఔలీ (ఉత్తరాఖండ్): ప్రశాంతమైన పచ్చిక మైదానాలలో సేదతీరేందుకు ఆస్ట్రియా వెళ్దామని ఆలోచిస్తున్నారా వెంటనే విరమించుకోండి. ఉత్తరాఖండ్‌లోని 'ఔలీ'ని సందర్శిస్తే.. 'ఔరా!' అనాల్సిందే! ఇక్కడి ఎత్తయిన పర్వతాలు, పచ్చికబయళ్లు. ఆస్ట్రియాలోని ప్రశాంతమైన శీతాకాలపు గ్రామాలను గుర్తుకు తెస్తాయి. ఇక్కడికి ప్రయాణం కట్టేస్తే.. హిమాలయ శిఖరాల మధ్య స్కీయింగ్, ట్రెక్కింగ్‌లాంటి సాహసయాత్రలతోపాటు పచ్చిక మైదానాల్లో ప్రశాంతతనూ ఆస్వాదించొచ్చు. స్కీయింగ్, కేబుల్ కార్ (రోప్‌వే), రైడ్ చైర్ లిఫ్ట్, నందా దేవి, కామత్ పర్వతాలు.. అదుతేమైన అనుభూతుల్ని పంచుతాయి. అందుకే.. ప్రొఫెషనల్ స్కీయర్లతోపాటు ఔత్సాహికులూ ఔలీని వాచ్‌లిస్ట్‌లో తప్పకుండా చేర్చుకుంటారు.

# ఫ్యూచర్ సిటీకి విపరీతమైన క్రేజ్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ.. దేశంలో మరే ఇతర కొత్త నగర నిర్మాణానికి దక్కని అరుదైన ప్రాముఖ్యతను దక్కించుకుంది. 13,500 ఎకరాల్లో సువిశాలంగా రూపుదిద్దుకోనున్న ఈ నగరం, కేవలం రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 విజయ ంతోనే ప్రపంచ పారిశ్రామిక పటంలో కీలక గమ్యస్థానంగా నిలిచింది. ఈ సమ్మిట్‌లో 44 దేశాల ప్రతినిధులు హాజరు కావడం, రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరగడం ఫ్యూచర్ సిటీ పట్ల ఇన్వెస్టర్ల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.దేశంలో ఇప్పటికే అనేక స్మార్ట్ సిటీలు, కొత్త నగరాల నిర్మాణ ప్రతిపాదనలు దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం అనేది సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికత, కార్యాచరణ వేగానికి నిదర్శనం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమ్మిట్ ముగిసిన వెంటనే ఫ్యూచర్ సిటీ కార్యరూపం దాల్చడానికి మార్గం సుగమమైంది. మౌలిక సదుపాయాలు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్,న్నాషు, ఎంటర్టైన్మెంట్, డిఫెన్స్, ఏఐ వంటి రంగాలకు లక్షల కోట్ల పెట్టుబడులు తరలివస్తున్నా యి. ఈ ప్రాంతాన్ని నివాస కేంద్రంగా, వ్యాపార, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.భార త్ ఫ్యూచర్ సిటీ నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరు విభాగాలుగా నిర్మించ నున్నారు. ముఖ్యమైన నిర్మాణ ప్రక్రియలో భాగంగా డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిం చారు, వచ్చే ఫిబ్రవరి చివరిలో నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇక మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు మొదలవుతా యి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు ఈ 13,500 ఎకరాల నగరాన్ని జీరో కార్బన్ సిటీగా రూపొందించే లక్ష్యంతో.. నగరం అంతటా అర్బన్ ఫారెస్ట్‌లు, రెయిన్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో పరిశోధన, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఇక్కడ ఉంటాయి. ఈ నగరం సమగ్ర జీవన కేంద్రంగా ఉండనుంది. ఇక్కడ 13 లక్షల మందికి ఉద్యోగాలు, 9 లక్షల జనాభా కోసం నివాస సముదాయాలు ఏర్పాటవుతాయి. అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ వంతారతో వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, రేసింగ్ ట్రాక్‌లు వంటి వినోద, క్రీడా సౌకర్యాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అద్భుతమైన మౌలిక వసతులు, అత్యాధునిక రవాణా వ్యవస్థలతో ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలవనుంది. సమ్మిట్ విజయం తర్వాత దేశంలో ఏ కొత్త నగరానికి దక్కని ప్రాముఖ్యత ఈ ప్రాజెక్ట్‌కు దక్కింది. ఇది తెలంగాణ విజన్–2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# మళ్లీ విస్తరణ ఆశలు...


**అదిలాబాద్,తెలంగాణ దిశ :** ఉన్నది రెండు క్యాబినెట్ బెర్తులు. ఎంతోమంది ఆశావ హులు. మరెన్నో క్యాస్ట్ ఈక్వేషన్స్. అయినా తన లెక్కలు తనకు ఉన్నాయంటున్నారు ఓ ఎమ్మెల్యే. ఎంబీసీ కోటాలో తనకు మినిస్ట్రీ పక్కా అని ధీమాగా ఉన్నారట. ఐయామ్ మోస్ట్ ఎలిజిబుల్ పర్సన్ అంటూ.. ఓ రేంజ్‌లో హోప్స్ పెట్టుకుని హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఇంతకు ఎవరా ఎమ్మెల్యే ఆయనకు అమాత్య యోగం అంత దగ్గరలో ఉందా రెండో సారి క్యాబినెట్ విస్తరణపై ఆ ఎమ్మెల్యే ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎంబీసీ కోటా.. డిస్ట్రిక్ ఈక్వేషన్స్ ఎలా ఎన్నో లెక్కలు వేసుకున్నా.. అప్పట్లో జస్ట్ మిస్. అయినప్పటికి పట్టు వదలని విక్రమార్కుడిలా అలుపెరగని ప్రయత్నాలు చేస్తున్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఇంకా మంత్రి వర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండటంతో..ఎంబీసీ కోటాలో ఛాన్స్ కోసం పట్టుబడుతున్నారట. రెండో విడత మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కించుకోవాలనే ఆశతో సౌత్ టు నార్త్ ఎఫర్ట్స్ పెట్టినప్పటికీ ఫలితం దక్కలేదట.అయితే సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇరుగు పొరుగు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మంత్రులయ్యారు కానీ..మక్కాన్ సింగ్ కోరిక నెరవేర లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలలో మోస్ట్ బ్యాక్ వర్డ్ క్యాస్ట్ ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ ఒక్కరే ఉన్నారు. మొదటి నుంచి ఎంబీసీ కోటాలో తనకు బెర్త్ దక్కడం ఖాయమని భావించిన ఆయనకు.. జిల్లా ఈక్వేషన్స్ మాత్రం అడ్డంకిగా మారుతు న్నాయట. ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ముగ్గురు మంత్రు లు కేబినెట్ లో ఉండటంతో ఆయనకు ఛాన్స్ దక్క లేదు. అయితే నెక్స్ట్ విస్తరణలో మాత్రంజిల్లా నుండి ఓ మంత్రిని తప్పించైనా మక్కాన్ సింగ్ కు బెర్త్ ఖాయమనే చర్చ జోరుగాసాగుతోం ది.2014, 2018లో రెండుసార్లు రామగుండం నుంచి పోటీ చేసి ఓడిన మక్కాన్ సింగ్.. 2023 ఎన్నికల్లో మాత్రం గెలుపొందారు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి హయంలో మక్కాన్ సింగ్ కు శాప్ ఛైర్మన్ పదవి దక్కింది. రాజశేఖర్ రెడ్డికే కాదు ఏపీ మాజీ సీఎం జగన్ తోసత్సంబంధాలున్న ప్పటికి మారిన రాజకీయ పరిణామాల తో ఆశించిన పదవులు ఆమడ దూరమయ్యాయి. ఇప్పుడు ఎమ్మెల్యేగా విజయం సాధించడం, పార్టీ అధికారంలో ఉ ఒడడంతో..ఎంబీసీ స్లోగన్ కలిసి వస్తుందనుకున్నారు. మొదట విడతలో బీసీ కోటలో పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు మంత్రి పదవులు దక్కగా..రెండో విడత క్యాబినెట్ విస్తరణలో వాకిటి శ్రీహరి మంత్రి అయ్యారు. ఎంబీసీ కోటాను పరిగణలోకి తీసుకుంటే తనకు మినిస్టర్ పదవి దక్కుతుంద నేది మక్కాన్ సింగ్ నమ్మకం. క్యాబినెట్ లో మొత్తం 18మందికి అవకాశం ఉండగా..సీఎంతో కలిసి 16మందితో క్యాబినెట్ కొనసాగు తుంది. మొదటి విడతలో 11 మందిని, రెండో విడతలో ముగ్గురికి క్యాబినెట్ లో బెర్త్ లు దక్కాయి. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో మరో రెండు ఖాళీలు మాత్ర మే మిగిలి ఉన్నాయి. మిగిలిన రెండింట్లో ఓ ఛాన్స్ ఇవ్వాలంటున్నా రట మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. పార్టీకి వీర విధేయుడిగా పని చేయడమే కాదుసామా జిక పరంగా చూసుకున్నా మోస్ట్ ఎలిజిబుల్ పర్సన్ అంటున్నారట. సీఎంరేవంత్ రెడ్డికి సన్నిహితుడేకాదు.రాహుల్ గాంధీతో మంచి సంబంధాలున్నాయి.ఇక అమాత్య పదవి దక్కితే మాత్రం మొదటి మంత్రిగా రామగుండం పొలిటికల్ హిస్టరీలో మిగిలి పోనున్నారు. కాబట్టి మక్కాన్ మంత్రి పదవి కోసం మాములుగా ట్రై చేయడం లేదట. అయితే అమాత్య రేసులోఉన్న మక్కాన్ సింగ్ కు రెండోసారి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడి పదవి దక్కింది. డీసీసీ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చినా తన సీనియారిటీకి తగ్గ పదవి ఇవ్వలేదనే అసంతృప్తితో ఉన్నారట ఎమ్మెల్యే. మంత్రి పదవిఎలాగో పెండింగ్ లో పడుతుంది.. కనీసం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ అయినా ఇవ్వాలి కదా అంటూ తన సన్నిహితుల దగ్గర డిస్కస్ చేస్తున్నారట. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కల నెరవేరుతుందా.. ఆయన మంత్రి పదవి ఆశ తీరుతుందో చూడాలి.

# డివిజన్ల పునర్విభజన షురూ!

**హైదారబాద్,తెలంగాణ దిశ :**ఎల్బీనగర్ నియోజకవర్గంలో డివిజన్ల పునర్విభజనతో నూతన డివిజన్ల ఏర్పాటుతో పాటు రాజకీయ వర్గాల్లో నూతనోత్సాహం కనిపిస్తుంది. జీహెచ్ఎంసీలో శివారు ప్రాంతాలను విలీనం చేసిన అనంతరం నూతన డివిజన్లను వాటి పేర్లలో ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకటించారు. కాగా, ఎల్బీనగర్ జోనల్ లోని హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిళ్ల పరిధిలోని డివిజన్లను పునర్విభజన చేశారు.నూతనంగా 9 నూతన డివిజన్లు ఏర్పాటు కాబోతున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూడు సర్కిళ్లలో ఇప్పటివ రకు మొత్తం 13 డివిజన్లు ఉండగా, వాటి స్థానంలో మొత్తం 22 డివిజన్లు రానున్నాయి. నూతన డివిజన్ల ఏర్పాట్లపై అభ్యం తరాలు, సలహాలు, సూచనలు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు కోరుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 11 డివిజన్లు ఉన్నాయి.

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 డివిజన్లు ఉన్నాయి. వీటికి అదనంగా నూతనం గా 7డివిజన్లు ఏర్పాటు చేయడంతో మొత్తంగా 18డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్లను సైతం పునర్విభజన చేశారు. రెండు డివిజన్ల స్థానం లో మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ జోనల్ పరిధిలో ఇప్పటి వరకు మూడు సర్కిళ్ల ఉన్నాయి. వీటిలో హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిళ్లు ఉన్నాయి. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో నాలుగు డివిజన్లు నాగోల్, మన్సూరాబాద్, హయత్ నగర్, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్లు ఉన్నాయి. ఎల్బీనగర్ సర్కిల్ లో ఇప్పటివరకు వనస్థలిపురం, హస్తినాపురం, చంపాపేట, లింగోజిగూడ డివిజన్లు ఉన్నాయి.సరూర్ నగర్ సర్కిల్ లో ఇప్పటివరకు కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం, సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్లు ఉన్నాయి. మూడు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లను పునర్విభజన చేసి, కొత్తగా ఎనిమిది డివిజన్లు ఏర్పాటు చేశారు. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజ న్లను యథావిధిగా ఉంచారు. అయితే, మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్ నగర్ డివిజన్ ను విభజించి డాక్టర్స్ కాలనీ పేరుతో కొత్త డివిజన్, రామకృష్ణాపురం డివిజన్ ను విభజించి ఎన్టీఆర్ నగర్ పేరుతో నూతన డివిజన్ ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఎల్బీనగర్ సర్కిల్ లో ఉన్న చంపాపేట డివిజన్ విభజించి నూతనంగా కర్మన్ ఘాట్, హస్తినాపురం డివిజన్ నుంచి బైరామల్ గూడ, వనస్థలిపురం డివిజన్ నుంచి చింతలకుంట,నాగోల్ డివిజన్ నుంచి సాయినగర్, మన్సూరా బాద్ డివిజన్‌నుంచి లెక్చరర్స్ కాలనీ, హయత్ నగర్ డివిజన్ నుంచి హైకోర్టు కాలనీ, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ నుంచి సాహెబ్ నగర్ డివిజన్లను ఏర్పాటుచేశారు. తాజాగా ఎల్బీనగర్ నియోజకవ ర్గంలో7 డివిజన్లు, మహేశ్వరం నియోజకవర్గంలో 2 నూతన డివిజ న్లు ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సరూర్ నగర్‌సర్కిల్ పరిధిలోని కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజ న్లను యథావిధిగా ఉంచారు. నియోజకవర్గంలోని డివిజన్ల పునర్విభజనతో రాజకీయ పార్టీలో నూతనోత్తేజం కనిపిస్తుంది. సుమారు 40 వేల జనాభాకు ఒక డివిజన్ ఏర్పాటు చేస్తుండడంతో కొత్తవారికి రాజకీయ రంగ ప్రవేశం లభిస్తుంది. పాలన వికేంద్రీకరణ కావడంతో ప్రజలకు మౌలిక, కనీస సౌకర్యాలు, వసతులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు కొత్తగా రాజకీయ అవకాశాలు అందరికీ అందుబాటులోకి వస్తాయి.

# పేకాట స్థావరం.. డ్రోన్ నిఘాతో బహిర్గతం



**అనంతపురం,తెలంగాణ దిశ :**అనంతపురం జిల్లా పోలీసులు వినూత్న విధానాలను అవలంబిస్తున్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, ముఖ్యంగా పేకాట స్థావరాలపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసులు సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అందులో భాగంగా రాయదుర్గం మండలం గొల్లలదొడ్డి గ్రామ శివారు ప్రాంతంలో శుక్రవారం యదేచ్ఛగా జరుగుతున్న పేకాట స్థావరాన్ని పోలీసులు డ్రోన్ సహాయంతో గుర్తించారు. గుర్తించడమే కాకుండా పేకాట ఆడుతున్న వారిపై మెరుపు దాడి చేశారు. పోలీసుల ఈ వినూత్న నిఘా విధానం పేకాట ఆడేవారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అందుకు సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. గొల్లలదొడ్డి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు గుమిగూడి పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. అయితే గతంలో మాదిరిగా నేరుగా దాడి చేయకుండా, అనుమానితుల కదలికలను ముందుగా డ్రోన్ ద్వారా నిశితంగా పరిశీలించాలని పోలీసులు నిర్ణయించుకున్నారు. ఆకాశంలో చక్కర్లు కొడుతున్న డ్రోన్ శబ్దం వినగానే, తమ స్థావరంపై నిఘా పడిందని పేకాట ఆడేవారు గ్రహించారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డి ఆందో ళనపడ్డారు. పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకునేందుకు పొలాల్లో కి, ముళ్లపొదల్లోకి పరుగు లంకించుకున్నారు. ఇదంతా కూడా డ్రోన్ విజువల్స్ లో రికార్డు అయ్యింది. అయితే వారి పారిపోతున్న దిశలను కూడా పోలీసులు గమనిస్తున్నారనే విషయాన్ని పేకాట ఆడిన వారి గ్రహించలేదు.అయితే డ్రోన్ ద్వారా వారి కదలికలను పర్యవేక్షించిన పోలీసులు పారిపోతున్న ఏడుగురు వ్యక్తులను చుట్టుముట్టి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 15,050 రూపాయల నగదుతో పాటు పేకాట ఆడేందుకు వినియోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కొత్త టెక్నాలజీని ఉపయోగించి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించడంపై స్థానికులు, ముఖ్యంగా శివారు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో డ్రోన్ నిఘా ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కూడా ఈ తరహా నిఘాను కొనసాగించాలని కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై నిఘా కొనసాగుతుందని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసు అధికారులు హెచ్చరించారు.

## హైదరాబాద్లో నగ్జియాన్ ఎనర్జీ యూనిట్

సోడియం–అయాన్ బ్యాటరీ కంపెనీ నగ్జియాన్ ఎనర్జీ, తన ఉత్పత్తి సదుపాయాలను విస్తరించడానికి రూ.200 కోట్లు పెట్టు బడి పెట్టనుంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ, కోయంబత్తూరులోని తన యూనిట్లో మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ అప్లికేషన్ల కోసం అధిక సామర్థ్యం గల సోడియం అయాన్ బ్యాటరీ ప్యాక్లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పుడు హైదరాబాద్లో కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ఇది 2026 చివరికి సిద్ధం అవుతుందని అంచనా. తమ వినియో గదార్ల నుంచి పెరుగుతున్న డిమాండ్ను దృష్టిలో పెట్టుకుని, కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ సీఈఓ అభిషేక్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ప్లాంట్, సెల్ తయారీ సదుపాయం ఇందులో ఉంటాయన్నారు. మనదేశంలో తొలి సారిగా సోడియం అయాన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ను తమ సంస్థ కోయం బత్తూరు యూనిట్లో తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ మాగ్జిమమ్ పవర్ పాయింట్ ట్రాకింగ్ (ఎంపీ పీటీ) ఉంటాయి.

# చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్

న్యూఢిల్లీ: ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయు లతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటు న్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగు మతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి షిప్‌పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది.

ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని అన్నారు. అది జరిగిన రెండు రోజులకే ఇరాన్ ఈ నౌకను సీజ్ చేసింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది.

దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.


## హిమాలయాల్లో న్యూక్లియర్ డివైస్..



న్యూఢిల్లీ: హిమాలయాల్లోని నందా దేవి కొండల్లో ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి న్యూక్లియర్ డివైస్ కూరుకుపోయింది. చైనాపై గూఢచ ర్యం కోసం 1965లో సీఐఏ రహస్యంగా ఓ మిషన్‌ను నిర్వహించింది. దీనిలో భాగంగా ప్లుటోనియం పవర్డ్ జనరేటర్‌ను అమెరికన్, ఇండియన్ పర్వతారోహకులు తీసుకెళ్లారు. అది ప్రమాదవశాత్తూ ఇక్కడ పడిపోయింది. దీని ప్రభావం పర్యావరణంపై పడుతుందనే ఆందోళన దశాబ్దాల నుంచి వ్యక్తమవుతున్నది. జపాన్‌లోని నాగసాకిపై వేసిన అణు బాంబులో ఉన్న పీయూ–239 ఐసోటోప్, అత్యధిక రేడియోధార్మిక ఇంధనం పీయూ–238 ఈ డివైస్‌లో ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ మిషన్‌ను నిర్వహించిన వారిని విస్తృత స్థాయిలో ఇంటర్వ్యూలు చేసినపుడు, అమెరికా, భారత్ ప్రభుత్వాల వద్ద ఉన్న రహస్య పత్రాలను పరిశీలించినపుడు, ఈ డివైస్ గురించి బయటపడింది. ఈ డివైస్‌పై సమాధానం చెప్పాలని భారతీయులు 1970వ దశకం నుంచి ఇప్పటికీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ న్యూక్లియర్ డివైస్ మంచు ప్రవాహంలో కొట్టుకొస్తే, రేడియో ధార్మిక పదార్థం గంగా నదిలో కలిస్తే, కోట్లాది మందికి క్యాన్సర్ ముప్పు తప్పదని హిమాలయాల సమీపంలోని గ్రామస్థులు,పర్యావరణవేత్తలు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లుటోనియం అత్యంత విషపూరిత పదార్థం.

# పదేళ్లకే ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్!





'పిట్ట కొంచెం కూత ఘనం' అన్న మాట ఈ పదేళ్ల శ్రేయావి మెహతాకి సరిగ్గా సరిపోతుంది. అడుగులు వేయడం నేర్వకముందే కెమెరాని పట్టుకోవడం మొదలుపెట్టిన ఈ చిన్నారి, ఏడేళ్లు వచ్చేసరికి ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌లకి ఏమాత్రం తీసిపోని రీతిలో ఫొటోలు తీసింది. వన్యప్రాణుల ఫొటోగ్రాఫర్లు అయిన తల్లీదండ్రీ కప్నా, శివాంగ్‌ల ప్రోత్సాహంతో ప్రపంచ రికార్డులని కూడా కొల్లగొడుతోంది. సూర్యోదయానికి కంటే ముందే ప్రకృతిలో గడపడం శ్రేయావికి ఎంతో ఇష్టం. అక్కడ కనిపించిన ప్రతి దృశ్యం తన కెమెరాలో బంధించడం తన అభిరుచి. అలా శ్రేయావి తీసిన ప్రతి ఫొటో ఒక అద్భుతం. చెట్ల ఆకుల మధ్య అల్లుకున్న సాలీడు గూడు ఎంత అందంగా ఉంటుందో ఆమె తీసిన ఫొటో చెబుతుంది. నిండుగా నిండిన చెరువు తెప్పపై మోడైన చెట్టుపై వాలిన పక్షులు నీటిలోనూ, చెట్టుపై ఒకేసారి కనిపించే తీరుని తను బంధించిన విధానం చూస్తే ఆశ్చర్యపోకమానం. సూర్యాస్తమయం వేళ గూడుకు చేరుకున్న పక్షులు, కోతులు, నీటిపై చేపలను వేటాడే కొంగలు, గాండ్రిస్తూ వస్తున్న పులి.. ఇలా ఎన్నో వన్యప్రాణుల జీవన దృశ్యాలు శ్రేయావి కెమెరాలో ఎంతో అందంగా ఇమిడిపోయాయి.

పిల్లలను నిద్రపుచ్చేందుకు రాత్రిపూట తల్లిదండ్రులు పిట్టకథలు చెబుతుంటారు. శ్రేయావి ఆ అవసరం లేకుండా పెరిగింది. అమ్మానా న్నతో పాటు నెలల వయసు నుండే జాతీయపార్కుల్లో తిరిగిన అనుభ వం ఆమె సొంతం. అక్కడి వన్యప్రాణులతో పాటు పెరిగింది. అవి ఉన్న చోటునే ఫొటో తీసేందుకు నాన్న శివాంగ్ వాటి నివాసాల్లో ఎలావేచి ఉంటాడో కళ్లారాచూసింది. అలా ప్రతిరోజూఅడవి, అందు లో ఉండే వన్య పాణులు తనకో కథ చెప్పాయి. ఏడాదిలో 300 రోజులు అమ్మానాన్నతో జాతీయ పార్కుల్లో గడిపిన శ్రేయావికి నాన్న కెమెరాలో బంధించిన ఫొటోలు భలే గమ్మత్తుగా అనిపించేవి. కెమెరాని పట్టుకుని నాన్నని అనుకరిస్తూ దూరంగా ఉన్న దృశ్యాలని చూడడంస రదాగా ఉండేది. ఆ ఆసక్తినిగమనించిన శివాంగ్, ఫొటోలు తీయడం లో తననినేర్పరి చేశాడు.ప్రముఖ ఫొటోగ్రాఫర్లతోకలిసి ప్రయాణించే టప్పుడు తనతో పాటు శ్రేయావిని కూడా పార్కులకి తీసుకెళ్లేవాడు.

'వైల్డ్ లైఫ్ టూరిజం కంపెనీ' పేరుతో ప్రకృతి ప్రేమికులని ఒక్క చోటకి చేర్చిన శివాంగ్ ఫరిదాబాద్ నివాసి. తన బృందంతో కలిసి వన్యప్రాణులను కెమెరాల్లో బంధించడం ఆయన అభిరుచి. అలా ఆ బృందం జాతీయపార్కుల్లో సంచరిస్తూ ఎన్నో జంతువులు, పక్షుల అద్భుత దృశ్యాలను ఫొటో ఫ్రేముల్లో భద్రపరిచారు. ఈ ప్రయాణంలో తన కూతురిలో దాగున్న నైపుణ్యాన్ని శివాంగ్ త్వరగానే గ్రహించారు. అందుకే శ్రేయావిని తను వెళ్లిన ప్రతిచోటుకి తీసుకెళ్లారు. అలా నాలుగేళ్లకే భరత్‌పూర్ నుండి మసారు మారా వరకు శ్రేయావి ప్రయాణించింది. ఎన్నో పక్షులు, జంతువులను తన చిట్టి చేతుల్తో ఫొటోలు తీసింది. తన చుట్టూ ఉన్న ప్రముఖ ఫొటోగ్రాఫర్లతో పాటు నైపుణ్యం సాధించేందుకు తెల్లవారుజామున 4:30కే మేల్కొని తండ్రి దగ్గర నైపుణ్యాలు నేర్చుకునేది. స్కూలు సమయానికంటే ముందే లేచి తన అభిరుచిపై ఇంతలా శ్రద్ధ పెట్టే సమయానికి శ్రేయావి వయసు కేవలం నాలుగేళ్లే.


ఆరేళ్లు వచ్చేసరికి ప్రొఫెషనల్ కెమెరాలో ఫొటోలు తీసేంతలా నైపుణ్యం సాధించింది. 10 ఏళ్లు వచ్చేసరికి 10 జాతీయ పార్కులు సందర్శించింది. ఏడాదిలో 30 నుండి 40 రోజులు వైల్డ్ సఫారీలు చేస్తుంది. 'ఈ ప్రయాణం చాలా కష్టమైనది. కొన్నిసార్లు కిలోమీటర్ల కొద్దీ కాలినడకనే వెళ్లాల్సి వుంటుంది. అయినా శ్రేయావి వెనదిరిగేది కాద'ని శివాంగ్ ఎంతో గర్వంగా చెబుతారు. శ్రేయావి కెమెరాలో బంధించిన ఫొటోలు గతేడాది 'నేచురల్ హిస్టరీ మ్యూజియం'లో ప్రదర్శితమయ్యాయి. అందులో తను తీసిన నెమళ్ల ఫొటోకి అవార్డు కూడా వచ్చింది. సూర్యాస్తమయం వేళ రెండు మగ నెమళ్లు ఒకదానికొకటి వ్యతిరేకదిశలో నిల్చుని ఉన్నాయి. చుట్టూ దట్టమైన అడవి. సూర్యకాంతి పడి అక్కడి చెట్ల నీడ తెరలు తెరలుగా కనిపిస్తోంది. శ్రేయావికి ఆ దృశ్యం అబ్బురమనిపించింది. అంతే తన కెమెరాలో ఆ అద్భుత దృశ్యాన్ని బంధించింది. ఆ ఫొటో ఎంత అందంగా వచ్చిందంటే, నెమళ్లు, సూర్యకాంతి, చెట్ల నీడలు చాలా స్పష్టంగా వేటికవే బొమ్మ గీసినట్లు ఉన్నాయి. ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్లకి కూడా ఆ దృశ్యం వచ్చిన తీరు చూసి ఎంతో ఆశ్చర్యమేసింది. బుల్లి శ్రేయావి సాధించిన ఘనత అది.

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి!

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చ డంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేవ విభజన, స్వాతంత్రా యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్రు, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగ ర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరిం చాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చా రు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకు ండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయ లేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యా లు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చిరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మా ర్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చా రు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాల యానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి.


దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

# అర్జున్ రాంపాల్ పెళ్లిపై క్లారిటీ..



బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇటీవల తెలుగులో నందమూరి బాలకృష్ణ హీరోగా వచ్చిన భగవంత్ కేసరి సినిమాలో విలన్‌గా నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. తాజాగా తన వ్యక్తిగత జీవితంపై, ముఖ్యంగా పెళ్లి విషయంలో అర్జున్ రాంపాల్ స్పష్టత ఇచ్చాడు. గత ఆరేళ్లుగా మోడల్, నటి గాబ్రియెల్లా డెమట్రాయిడ్స్‌తో అర్జున్ రాంపాల్ డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ జంటకు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే ఇంతకాలం కలిసి జీవిస్తున్నప్పటికీ వీరి పెళ్లిపై ఎప్పుడూ స్పష్టత లేదు. తాజాగా ఈ ఇద్దరూ కలిసి ఓ పాడ్‌కా స్ట్‌లో పాల్గొని తమ పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ పాడ్‌కాస్ట్‌లో యాంకర్ అర్జున్ రాంపాల్–గాబ్రియెల్లా డెమట్రాయిడ్స్‌ల పెళ్లి గురించి ప్రశ్నించగా, అర్జున్ రాంపాల్ స్పందిస్తూ, "మాకు రీసెంట్‌గా ఎంగేజ్మెంట్ అయ్యింది. కానీ ఇంకా పెళ్లి కాలేదు" అని వెల్లడించాడు. దీనికి గాబ్రియెల్లా స్పందిస్తూ, "పెళ్లి ఎప్పుడు అవుతుందో కూడా తెలియదు" అని చెప్పడంతో యాంకర్ షాక్‌కు గురయ్యాడు. అయితే ఆరేళ్లుగా కొనసాగుతున్న వారి ప్రేమ ఇప్పుడు అధికారికంగా నెక్స్ట్ స్టెప్‌కు చేరినట్టుగా స్పష్టమవుతోంది. ఎంగేజ్మెంట్ పూర్తయిన నేపథ్యంలో త్వరలోనే పెళ్లి కూడా ఉండొచ్చన్న చర్చ బాలీవుడ్ వర్గాల్లో మొదలైంది. ఇక అర్జున్ రాంపాల్ వ్యక్తిగత జీవితాన్ని చూస్తే, ఆయన 1998లో ప్రొడ్యూసర్ మెహర్ జెసియాను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అయితే పరస్పర విభేదాల కారణంగా 2018లో విడిపోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత గాబ్రియెల్లా డెమట్రాయిడ్స్‌తో ప్రేమలో పడ్డ అర్జున్ రాంపాల్, పెళ్లి చేసుకోకుండానే ఆమెతో కలిసి జీవిస్తూ ఇద్దరు కుమారులకు తండ్రయ్యాడు. ఇప్పుడు ఎంగేజ్మెంట్ వార్తతో అర్జున్ రాంపాల్–గాబ్రియెల్లా జంట పెళ్లిపై మరోసారి ఆసక్తి నెలకొంది. ఈ జంట ఎప్పుడు వివాహ బంధంలోకి అడుగుపెడుతుందన్నది చూడాల్సి ఉంది.

# ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ



మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్టబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# రాజమౌళితో సూర్య మిస్ చేసుకున్న రెండు బ్లాక్ బస్టర్ మూవీలు ఇవే!



భారత సినీ పరిశ్రమ గతిని మార్చిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి. 'బాహుబలి' చిత్రంతో తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటి, పాన్ ఇండియా మార్కెట్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చారు. ఆయన దర్శకత్వంలో నటించాలని దేశవ్యాప్తంగా ఎందరో స్టార్ హీరోలు ఎదురుచూస్తుంటారు. అయితే, రాజమౌళి కెరీర్‌ను మలుపు తిప్పిన రెండు కీలక చిత్రాలను ఆయన మొదట తమిళ స్టార్ హీరో సూర్యతో చేయాలని భావించినట్లు తాజాగా ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, రవితేజ హీరోగా వచ్చిన బ్లాక్‌బస్టర్ 'విక్రమార్కుడు', రామ్ చరణ్‌తో తెరకెక్కిన ఇండస్ట్రీ హిట్ 'మగధీర' చిత్రాల కథలను రాజమౌళి తొలుత సూర్యకు వినిపించారట. ఈ రెండు ప్రాజెక్టులను ఆయనతోనే చేయాలని బలంగా అనుకున్నప్పటికీ, కొన్ని అనివార్య కారణాలు, భాషా పరమైన అంశాల దృష్ట్యా ఆ ఆలోచన కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత ఆ కథలతో తెలుగు హీరోలనే సంప్రదించడం సరైనదని భావించి, ముందుకు సాగారు. ఆ తర్వాత 'విక్రమార్కుడు', 'మగధీర' చిత్రాలు ఎంతటి ఘన విజయం సాధించాయో అందరికీ తెలిసిందే. ఒకవేళ ఆ రెండు సినిమాలు సూర్య చేసి ఉంటే,

ఆయన కెరీర్ మరో స్థాయిలో ఉండేదని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అప్పటి నుంచి రాజమౌళి దర్శకత్వంలో ఒక చిన్న పాత్రలోనైనా నటించడానికి తాను సిద్ధంగా ఉన్నానని సూర్య పలు సందర్భాల్లో తన ఆసక్తిని వ్యక్తపరిచారు. మరి భవిష్యత్తులోనైనా ఈ క్రేజీ కాంబినేషన్ సెట్ అవుతుందేమో చూడాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215